# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక


విలేకరులు కావలెను
జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న
జనం రిపోర్టర్
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.
అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు
సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 238, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం -27 - డిసెంబర్ - 2024

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## అల్పపీడనం ఎఫెక్ట్.. ఏపీ వ్యాప్తంగా భారీ వర్షాలు



అమరావతి :విశాఖపట్నం: తీవ్ర అల్పపీడనం అల్పపీడనంగా బలహీనపడిందని వాతావరణ శాఖ వెల్లడించింది. అల్పపీడనం మరింత బలహీన పడి ఉపరితల ఆవర్తనం కొనసాగుతుంది. కోస్తా తీరం వెంబడి బలమైన ఈదురు గాలులు విస్తాయని పేర్కొంది.

## రేపిస్టులు, హంతకులను క్షమించేది లేదు..
## వారికి మరణ శిక్షే : డొనాల్డ్ ట్రంప్




న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మరికొన్ని రోజుల్లో అధ్యక్ష బాధ్యతల నుంచి వైదొలగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తనకున్న అధికారాలతో వివిధ కేసుల్లో శిక్ష అనుభవిస్తున్న అనేక మందికి క్షమాభిక్ష ప్రసాదిస్తున్నారు. ఇందులో భాగంగానే రెండు రోజుల క్రితం ఫెడరల్ మరణశిక్షను ఎదుర్కొంటున్న 40 మంది ఖైదీల్లో మిగతా..2లో

## అస్వస్థతకు గురైన సోనియా గాంధీ



- అస్వస్థతకు గురైన కాంగ్రెస్ మాజీ అధినేత్రి
- కర్ణాటకలోని బెళగావిలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాలు
- తల్లి వెంటే ఉన్న ప్రియాంక గాంధీ

## భారత్‌కు అత్యంత ప్రమాదకర వ్యక్తి...
## బంగ్లాదేశ్ జైలు నుంచి విడుదల



- ఖలీదా జియాకు అత్యంత సన్నిహితుల్లో అబ్దుస్ సలాం పింటు ఒకడు
- ఆమె క్యాబినెట్‌లో విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన వైనం
- భారత్‌పై దాడి కోసం పాక్ ఉగ్రవాదులకు ఆర్థిక సాయం, ఆయుధాల సరఫరా
- షేక్ హసీనా ర్యాలీపై దాడి.. 24 మంది మృతి
- 2008లో అరెస్ట్.. 2018లో మరణశిక్ష
- ప్రభుత్వం మారడంతో ఆ తీర్పు కొట్టేసిన కోర్టు.. జైలు నుంచి విడుదల

# చకచకా అమరావతి



**రాజధానిలో శాశ్వత భవనాల నిర్మాణానికి చకచకా అడుగులు**

- ప్రపంచ బ్యాంకుతోపాటు ఆసియా అభివృద్ధి బ్యాంకు నుంచి రూ.15 వేల కోట్లు రుణం
- రాజధానిలోని సచివాలయం కోసం నిర్మిస్తున్న ఐదు ఐకానిక్ టవర్ పనులు చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది
- మళ్లీ టెండర్లు పిలిచిన ప్రభుత్వం మరో పక్క నుంచి పనులు
- చంద్రబాబు ప్రభుత్వం మళ్లీ రాజధాని పనులపై ఫోకస్ చేసింది
- పునాదుల్లో నిలిచిన నీళ్లను తోడే ప్రక్రియను స్టార్ట్

అమరావతి : చకచకా అమరావతి ఏపీ రాజధాని అమరావతి నిర్మాణ పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఐదేళ్ల క్రితం నిలిచిన నిర్మాణ పనులు మళ్లీ మొదలుపెట్టేందుకు టెండర్లు పిలుస్తున్న ప్రభుత్వం.. పనులు చేపట్టేందుకు అనువుగా మిగతా..2లో



## టాలీవుడ్ కి భారీ షాక్.. బెనిఫిట్ షోలు, టికెట్ల రేట్ల పెంపు ఉండవని స్పష్టం చేసిన రేవంత్ రెడ్డి




2లో

- తగిన బందోబస్తు ఉంటేనే సినిమా ఈవెంట్లకు అనుమతి ఇస్తామన్న సీఎం
- బౌన్సర్ల విషయంలో కఠినంగా ఉంటానని హెచ్చరిక
- అభిమానులను కంట్రోల్ చేయాల్సిన బాధ్యత సెలబ్రిటీలదేనని వ్యాఖ్య

సినీ ప్రముఖులతో కొనసాగుతున్న సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన ప్రకటన చేశారు.

## ప్రజల కారణంగా వైసీపీ ఓడిపోలేదు... ఉద్యోగులు కూడా బాధపడుతున్నారు: రోజా



- చంద్రబాబు అప్పులపై అప్పులు చేస్తున్నారన్న రోజా
- కూటమి నేతల తప్పుడు ప్రచారం వల్లే వైసీపీ ఓడిపోయిందని వ్యాఖ్య
- రాబోయేది వైసీపీ ప్రభుత్వమేనని ధీమా

అమరావతి : కూటమి ప్రభుత్వం ఏర్పడిన 6 నెలలకే ప్రజలకు నరకం చూపిస్తున్నారని వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా విమర్శించారు. మహిళలు, విద్యార్థులు, యువతను మిగతా..2లో

## సంక్రాంతి నుంచి రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణ



- అర్హులైన పేదలకు కొత్త రేషన్ కార్డులు
- సంక్రాంతి నుంచి కొత్త దరఖాస్తుల స్వీకరణ
- ప్రజాపాలన దరఖాస్తులతో పాటు కొత్త దరఖాస్తులు

హైదరాబాద్: పేద ప్రజల ఆహార భద్రతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్‌కార్డుల ద్వారా రాయితీపై బియ్యం, ఇతర వస్తువులు అందిస్తున్నాయి.

# మహిళ ప్రాణాలు కోల్పోవడం వల్లనే ప్రభుత్వం సీరియస్: రేవంత్ రెడ్డి

## సంధ్య థియేటర్ ఘటనపై ఆవేదన వ్యక్తం చేశారు

- శాంతిభద్రతల విషయంలో రాజీ లేదన్న సీఎం రేవంత్.. ఇకపై బౌన్సర్లపై సీరియస్‌గా ఉంటామన్నారు
- తమది ప్రజా ప్రభుత్వం అంటున్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- తెలంగాణ రైజింగ్‌లో బిజినెస్ మోడల్‌ని తీసుకెళ్దామన్నారు భట్టి ప్రజల భద్రత తమకు అత్యంత ముఖ్యం
- అదేవిధంగా ప్రభుత్వాన్ని కలిసే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు చెప్పారు అల్లు అరవింద్
- అసెంబ్లీలో చెప్పిన మాటకు కట్టుబడి ఉన్నామన్న రేవంత్ ఇకపై బెనిఫిట్ షోలు ఉండబో

2లో



హైదరాబాద్ : సినీ ప్రముఖుల భేటీ అయిన సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. టాలీవుడ్‌కి పూర్తి మద్దతు ఉంటుందన్నారు. సంధ్య థియేటర్ ఘటనపై ఆవేదన వ్యక్తం చేశారు.

## ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్‌ను పంపించేందుకు ఆప్ ప్రయత్నాలు..!



న్యూఢిల్లీ : ప్రతిపక్ష ఇండియా కూటమిలో విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ముఖ్యంగా కూటమి భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్ , ఆప్ మధ్య వైరం రోజురోజుకూ పెరిగిపోతోంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ ఆమ్ ఆద్మీ పార్టీపై కాంగ్రెస్ ఆరోపణలతో ఈ వైరం మరింత ముదురుతోంది. తాజాగా ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీని బయటకు పంపించేందుకు అధికార ఆమ్ ఆద్మీ పార్టీ ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆమ్ ఆద్మీ పార్టీ ఇస్తున్న ఎన్నికల హామీలపై కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఎన్నికల సందర్భంగా ఆచరణ సాధ్యం కాని హామీలు అమలు చేస్తామని కేజ్రీవాల్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ హస్తం పార్టీ ఆరోపించింది. ఈ నేపథ్యంలోనే ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీని బయటకు పంపించేందుకు ఆప్ ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది.

# ఆరు గ్యారెంటీలను అటకెక్కించి.. ఎమర్జెన్సీని ఏడో గ్యారెంటీగా అమలుచేస్తున్న ముఖ్యమంత్రి

- ప్రజల్లో వెల్లువెత్తుతున్న వ్యతిరేకతను తట్టుకోలేక.. నిర్బంధం, అణచివేతతో బీఆర్ఎస్ గొంతునొక్కే విఫల యత్నం
- అక్రమంగా అరెస్టుచేసిన ఎర్రోళ్ల శ్రీనివాస్ ను వెంటనే విడుదల చేయాలి
- తప్పుడు కేసులతో రాజకీయ ప్రత్యర్థులను భయపెట్టాలని చూసే విష సంస్కృతికి చరమగీతం పాడాలి



హైదరాబాద్: బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా పనిచేసిన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అక్రమంగా అరెస్టుచేయడం దుర్మార్గమైన చర్య అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో దళిత, బహుజన వర్గాలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం బీఆర్ఎస్ తరఫున ప్రశ్నిస్తున్నందుకే ఎర్రోళ్లపై కక్షగట్టి అక్రమ కేసులతో వేధించాలని చూస్తున్నారు. కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా తెల్లవారుజామున ఎర్రోళ్ల ఇంటికి వెళ్లి వారి కుటుంబసభ్యులను భయభ్రాంతులకు గురిచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇందిరమ్మ రాజ్యంలో ఆరు గ్యారెంటీలను అటకెక్కించి, ఏడో గ్యారెంటీగా ఎమర్జెన్సీని ముఖ్యమంత్రి అమలుచేస్తున్నారు. ప్రజల్లో వెల్లువెత్తుతున్న వ్యతిరేకతను తట్టుకోలేక.. నిర్బంధం, అణచివేతతో బీఆర్ఎస్ గొంతునొక్కే విఫల యత్నం చేస్తున్నారు. రోజురోజుకూ పెరిగిపోతున్న నేరాల నియంత్రణలో పూర్తిగా చేతిలెత్తేసి, ప్రధాన ప్రతిపక్షాన్ని ఎలా నియంత్రించాలనే దానిపైనే సర్వశక్తులు ఒడ్డుతున్నారు. అక్రమంగా అరెస్టుచేసిన ఎర్రోళ్ళ శ్రీనివాస్ ను వెంటనే విడుదల చేయాలి. తప్పుడు కేసులతో రాజకీయ ప్రత్యర్థులను భయపెట్టాలని చూసే విష సంస్కృతికి చరమగీతం పాడాలి. బీఆర్ఎస్ పార్టీకి కేసులు కొత్తకాదు, అరెస్టులు అంత కన్నా కాదు.. ఆత్మగౌరవ పోరాటాలతో సాధించుకున్న తెలంగాణలో ఇలాంటి బెదిరింపు చర్యలకు భయపడే వారెవరూ లేరంటూ కేటీఆర్ చేశారు.

## టీడీపీ, జనసేనలు కేంద్రానికి గులాంగిరి చేస్తున్నాయి: షర్మిల



- వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను కేంద్రం ఆదుకోవడం లేదన్న షర్మిల
- మిట్టల్ స్టీల్ గురించి చంద్రబాబు చర్చిస్తున్నారని విమర్శ
- వైజాగ్ స్టీల్ ను సెయిల్ లో విలీనం చేయాలని డిమాండ్

## వెలగని వీధిలైట్లు స్పందన లేని అధికారులు



నార్పల /డిసెంబర్ 26(జనం రిపోర్టర్): మండల కేంద్రంలోని ప్రధాన రహదారుల కూడళ్ళలో, కొన్ని వీధులలో వీధిలైట్లు వెలగకపోవడం గమనార్హం. విచిత్రమేమిటంటే ప్రధాన రహదారులలో వీధిలైట్లు వెలగకపోవడం వంటి సమస్యను సంబంధిత అధికారులు పట్టించుకోకుండా ఉండటం గమనార్హం. ఉయ్యాలకుంట వీధి, చైతన్య కాలనీ తదితర వీధులలో ఉన్న వీధిలైట్లు వెలగడం లేదు. ఇదే అదునుగా భావించి నార్పల లో వరుస చోరీలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆందోళన పడుతున్నారు. ఇప్పటికైనా మండల వ్యాప్తంగా ఉన్న వీధిలైట్ల సమస్యను సత్వరమే పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సిపిఐ 100 సంవత్సరాలు, జెండా ఆవిష్కరణ



నార్పల /డిసెంబర్ 26(జనం రిపోర్టర్): మండలంలో పంచాయతి ఆఫీస్ నందు జండా కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిపిఐ మండల కార్యదర్శి సాకే గంగాధర్ మాట్లాడుతూ గతంలో సిపిఐ పార్టీ పనిచేస్తున్న భూ పోరాటం ఇండ్ల స్థలాల కోసం పోరాటం చేసి పేదల పక్షాన నిలబడిన భారత కమ్యూనిస్టు పార్టీ అని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి చాపల రామంజి సిపిఐ సీనియర్ నాయకులు నాగరాజు సుధాకర్ రైతు సంఘం మండల కార్యదర్శి లలితమ్మ పెద్దక్క నారాయణప్ప సూరి తిరుపతమ్మ రాజు సంజీవ రాయుడు ఐసు అల్తాఫ్ వెంకట్రాముడు చలపతి నారాయణ తదితరులు పాల్గొన్నారు

## చిరంజీవి కార్తీక్ వెంకట ప్రణవ్ పుట్టిన రోజు సందర్భంగా
## దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యాచకులకు భోజనం పంపిణీ



డిసెంబర్ 26 పొదిలి జనం రిపోర్టర్ : తూర్పు గోదావరి జిల్లా రావులపాలెం వాస్తవ్యులు శ్రీ గ్రంధి దుర్గారావు గారు - శ్రీమతి నాగరాణి గారి దంపతుల కుమారుడు, చిరంజీవి కార్తీక్ వెంకట ప్రణవ్ పుట్టిన రోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యుల పదిమంది నిరుపేదలకు యాచకులకు భోజనం పెట్టాలన్న మంచి ఉద్దేశంతోటి హెూప్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ వారికి భోజనం పంపిణీ పెట్టమని తెలియజేయడం జరిగింది హెూప్ హెల్పింగ్ హాండ్స్ మరియు దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పొదిలి పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలలో తిరుగుతున్న యాచకులకు పంపిణీ చేయడం జరిగింది. భోజనం అందుకున్న యాచకులు ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న , చిరంజీవి కార్తీక్ వెంకట ప్రణవ్ బాబుని చల్లగా ఉండాలని మనస్ఫూర్తిగా దీవించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు, ఆంజనేయులు, రాధా, బ్రహ్మారెడ్డి, గౌస్య, రంగ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్
## ఆవిష్కరించిన బొందలవాడ శివకృష్ణచౌదరి



నార్పల /డిసెంబర్ 26(జనం రిపోర్టర్): తెలుగుదేశంపార్టీ అనుబంధ సాఫ్ట్ వేర్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో ముద్రించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్లను తెలుగుదేశంపార్టీ యువనాయకులు మెల్లంపూటి శివకృష్ణచౌదరి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా శివకృష్ణచౌదరి మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ బలోపేతంలో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ల పాత్ర కీలకమైెందన్నారు. ఈ కార్యక్రమంలో సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు మెల్లంపూటి జగదీష్, కాంద్ర రాజేష్, మనోహర్, లిఖిత్, తిరుమల నాయుడు, వెంకటేష్, గౌతమ్, రాయవరం వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి



నార్పల /డిసెంబర్ 26(జనం రిపోర్టర్): మండల కేంద్రంలోని మేజర్ పంచాయితీ కార్యాలయంలో కొనసాగుతున్న ఆధార్ సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఎంపీడీవో గంగావతి కోరారు. ఆధార్ లో పేరు, అడ్రస్, పుట్టిన తేదీ, లింగ తప్పుల మార్పుల కోసము మరియు నూతన ఆధార్ నమోదు చేయడంలాంటి ఆధార్ సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.

## యాదవ మహాసభ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా భగవాన్ యాదవ్





వెల్గటూర్ /డిసెంబర్ 26(జనం రిపోర్టర్): అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలోని ఎండపల్లి మండలం అంబారిపేట గ్రామానికి చెందిన ఎలుక భగవాన్ యాదవ్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల బాబురావు యాదవ్ హైదరాబాద్ లోని సంఘ కార్యాలయంలో నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఎలుక భగవాన్ యాదవ్ మాట్లాడుతూ గత 25 ఏళ్లుగా యాదవుల అభ్యున్నతి కోసం పాటుపడుతున్న తన సేవలను గుర్తించి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు బద్దుల బాబురావు యాదవ్ కు, తన నియామకానికి సహకరించిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల రవీందర్ యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మణ్ యాదవ్, కార్యదర్శి రమేష్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేకల రాజేందర్ యాదవ్, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు పలుమారు మల్లేష్ యాదవ్, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎలుక రాజు యాదవ్, బొబ్బిలి వెంకటస్వామి, ముఖేష్ యాదవ్ లకు కృతజ్ఞతలు తెలియజేశాడు. కాగా భగవాన్ యాదవ్ నియామకం పట్ల అఖిల భారత యాదవ మహాసభ ఉమ్మడి వెల్గటూర్ మండల స్థానిక నాయకులు అల్లే వెంకటేష్ యాదవ్, మాచర్ల రాజేందర్ యాదవ్, నక్క లక్ష్మణ్ యాదవ్, గెల్లు చంద్రశేఖర్ యాదవ్, రాపాక మహేందర్ యాదవ్, మేకల సంతోష్ యాదవ్, కూస లక్ష్మణ్ యాదవ్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## ఆత్మహత్యకు పాల్పడి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



వెల్గటూర్ /డిసెంబర్ 26(జనం రిపోర్టర్): వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిదిలోని రాజారాంపల్లికి చెందిన గన్నేరువరం చంద్రయ్య (35)అనే వ్యక్తి ఈ నెల 19 న ఆత్మహత్యకు పాల్పడగా ఆసుపత్రికి తరలించగాచికిత్సపొందు తూబుధవారంమృతిచెందినట్లు ఎస్సై ఉమసాగర్ తెలిపారు. వివరాల్లోకి వెళితే మృతుడు గన్నేరువరం చంద్రయ్య పై 2015 లో సిరిమల్ల లీలావతి అనునామే కేసు పెట్టగా అట్టి కేసు ప్రస్తుతం ట్రయల్ కు రావ దంతో ఈ కేసులో శిక్ష పడుతుం దని భయం తోపాటు, తన హార్వెస్టర్ సరిగా నడవకపోవ డంతో రెండులక్షలరూపాయలు నష్టం వచ్చి అప్పుచేసి అప్పులు తీర్చడం కష్టంగా మారడంతో పురుగుల మందు సేవించి ఆత్మ హత్య ప్రయత్నం చేశాడని, చివరకు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లు తెలుస్తుంది.మృతుని భార్య గన్నేరువరం లత పిర్యాదు మేర కు కేసునమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ ఉమాసాగర్ తెలిపారు.

## భారత గడ్డపై సీపీఐకి వందేళ్ళు...

నార్పల /డిసెంబర్ 26(జనం రిపోర్టర్): శత వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని పిలుపు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆవిర్భవించి 99 ఏళ్లు పూర్తి చేసుకొని నేటికి వందేళ్ళు. ఈ సందర్భంగా డిసెంబర్ 26 నుండి జరిగే శత . 1925 , డిసెంబర్ 26 ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో ఆవిరిపించిన సీపీఐ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా భారతదేశంలో సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని పిలుపునిచ్చిన ఏకైక పార్టీ సీపీఐ. దేశంలో వందేళ్ళ చరిత్ర కలిగిన పార్టీలు కాంగ్రెస్, సీపీఐ మాత్రమే. దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న అనేక మంది త్యాగాలు చేశారు. జైలుకెళ్లారు. ప్రాణాలు సైతం తృణపాయంగా అర్పించారు. ఆ పోరాటంలో పాల్గొన్న వారందరినీ స్వాతంత్ర సమరయోధులుగా గుర్తించారు.సీపీఐ పేదల భూముల కోసం, భుక్తి , విముక్తి కోసం పోరాటాలు చేసింది. స్వాతంత్ర్యానంతరం కూడా సీపీఐ కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర ఉద్యమాలు చేసింది. కమ్యూనిస్టు పార్టీ చరిత్ర, త్యాగాలను నేటి తరం తెలుసుకోవాలి.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి. ..



పొన్నూరు డిసెంబర్ 26. జనం రిపోర్టర్: పొన్నూరు మండలం కసుక్రు గ్రామం శివారు బుధవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. పొన్నూరు రూరల్ పోలీసుల కథనం ప్రకారం ఉప్పరపాలెం గ్రామానికి చెందిన గీతం గోపి (31) పొన్నూరు నుండి స్వగ్రామం తిరిగి వెళుతుండగా మార్గం మధ్యంలో గుంతలు పడి ఉండటం గమనించకపోవడంతో ప్రమాదవశాత్తు బండి అదుపుతప్పి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. గోపి తండ్రి ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్సై కిరణ్ బాబు కేసు నమోదు చేశారు.

## పొన్నూరులో సీపీఐ శతవార్షిక దినోత్సవం



పొన్నూరు డిసెంబర్ 26. జనం రిపోర్టర్: పొన్నూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా భారతదేశంలో ఆవిర్భవించి 100 సంవత్సరాల సందర్భంగా శతవార్షిక జయంతి జెండాను ఆవిష్కరించారు. సిపిఐ పార్టీ నాయకుడు ఆరేటి రామారావు పాల్గొని మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి హక్కుల సాధనకు కమ్యూనిస్టు పార్టీ భారతదేశంలో ఆవిర్భవించిందని పేర్కొన్నారు. సిపిఐ నాయకులతోపాటు ట్రేడ్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## పేదల ప్రజల ఆశాజ్యోతి వి ఎం రంగా :అంబటి



పొన్నూరు డిసెంబర్ 26. జనం రిపోర్టర్: ప్రజా నాయకుడు ఎదురులేని మనిషి ఆఖరి నిమిషం వరకు ప్రజా సమస్యలపై పోరాడినా జననేత స్వర్గీయ వంగవీటి మోహన రంగా ఆదర్శనీయుడని పొన్నూరు వైయస్సార్ పార్టీ నాయకుడు, శ్రీ వెంకటేశ్వర భవన్ అధినేత అంబటి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం వంగవీటి మోహనరంగా 36 వ వర్ధంతిని పుష్కరించుకొని పట్టణంలోని రామ మందిరం దగ్గర ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆంధ్ర టైగర్ రంగన్న అతను వ్యక్తి కాదు ఒక మహాశక్తి అతను జైలు గోడల మధ్య ఉండి ప్రజల అభిమానంతో గెలిచిన ఒకే ఒక్క రాజకీయ యోధుడని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బెజవాడ పులిబిడ్డ పేద ప్రజల వంగవీటి మోహన రంగా వర్ధంతి కి యావత్ ఆంధ్రప్రదేశ్ తరపున నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు.

## భూమిలేని నిరుపేదలకు ఇచ్చే చేయూత పథకానికి
## నిబంధనలు విధించడం సరికాదు: అజయ్



/డిసెంబర్ 26(జనం రిపోర్టర్): భూమి లేని పేదలకు అందించే చేయూతకు నిబంధనలు పెట్టడం సరికాదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ .అజయ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలలో భాగంగా భూమిలేని కుటుంబాలకు అందించే చేయూత పథకంలో అనేక నిబంధనలు పెట్టడం పై ప్రభుత్వం పునరాలోచించుకోవాలని కోరారు. ఉపాధి హామీలో జాబ్ కార్డు కలిగి ఏడాదిలో 100 రోజుల పనులు పూర్తి చేసిన కుటుంబాలకు మాత్రమే చేయూత పతకం కింద ఏడాదికి 12,000 నగదును అందజేస్తామని ప్రభుత్వం నిర్ణయించడం వల్ల తెలంగాణలో లక్షల కుటుంబాలకు ఈ పథకం అందక నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమంలో చేయూత పథకానికి దరఖాస్తు చేసిన ప్రతి కుటుంబానికి ఏడాదికి 12,000 నగదు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జాబ్ కార్డు ఉన్నా లేకున్నా భూమిలేని కుటుంబాలు ఎంతమంది ఉన్నా చేయూత పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మభ్యపెడుతూ లేనిపోని నిబంధనలతో లబ్ధిదారుల సంఖ్యకు కోత పెట్టడం సరైనది కాదని హితవు పలికారు. చేయూత పథకం కొరకు దరఖాస్తు చేసిన జాబితాను గ్రామపంచాయతీల నోటీసు బోర్డులలోజాబితా ప్రదర్శించాలని అన్నారు. రాష్ట్రంలోని మునిసిపాలిటీలో ఉపాధి హామీ పథకం రద్దయిందని అటువంటి మునిసిపాలిటీలకు కూడ చేయుత పథకం వర్తింప చేయాలని డీమాండ్ చేశారు. గత పదేళ్ల పరిపాలనలో టిఆర్ఎస్ ప్రభుత్వం కూడా రేషన్ కార్డులు ఇవ్వలేదని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైనా వెంటనే రేషన్ కార్డుల్లో పేర్లు చేర్పులు మార్పులకు మరియు . కొత్త రేషన్ కార్డులకు నోటిఫికేషన్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూమిలేని కుటుంబాలకు సైతం రైతు బీమా తరహాలో ఇన్సూరెన్స్ లాంటి పథకాన్ని తీసుకురావాలని కోరారు. చేయూత పథకంలో లేనిపోని నిబంధనలు పెట్టడంతో గ్రామీణ ప్రాంతాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీలు అత్యధికంగా నష్టపోయే ప్రమాదం ఉందని దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరికి చేయూత పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

## అమరచింతలో సిపిఐ వందేళ్ళ ఆవిర్భావ వేడుకలు



అమరచింత వనపర్తి డిసెంబరు 26 జనం రిపోర్టర్: అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శతజయంతి వేడుకలను గురువారం సిపిఐ జెండా కట్ట వద్ద ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. సిపిఐ మండల కార్యదర్శి అబ్రహం సిపిఐ జెండాను ఎగరవేసి కార్మికులకు, కర్షకులకు ప్రజలకు విప్లవ అభినందనలు తెలిపారు. వంద సంవత్సరాల వేడుకలు సందర్భంగా అబ్రహం, పట్టణ కార్యదర్శి భాస్కర్, శ్యాంసుందర్ కేకును కట్ చేసి కార్యకర్తలకు ప్రజలకు పంచిపెట్టారు. అనంతరం అబ్రహం మాట్లాడుతూ 100 సంవత్సరాల క్రితం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏర్పడిందని ఆనాటి నుండి నేటి వరకు వర్గాల కార్మికుల కర్షకుల పక్షాన ఎన్నో పోరాటాలు చేస్తూ ఆనాటి నుండి నేటి వరకు ప్రభుత్వాలు ప్రజల పట్ల అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ఈనాడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా విధానాలను ఎప్పటికప్పుడు సిపిఐ ఖండిస్తూ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. కేంద్రం అనుసరిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను ఆయన తీవ్రంగా ఖండించారు. వందేళ్ళ పోరాటంలో సిపిఐ పార్టీ అనేక ఆటుపోట్లు ఎదుర్కొని నిలబడిన చరిత్ర ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ సిపిఐ నాయకులు మోష, రఘు, సౌలు, ఇజ్రాయిల్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఈడబ్ల్యూస్ కోటాను ఎత్తివేయండి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిగుర్ల శ్రీనివాస్ డిమాండ్



కరీంనగర్ /డిసెంబర్ 26(జనం రిపోర్టర్): ఈడబ్ల్యూస్ కోటాతో ఎస్సీ ఎస్టీ బీసీలకు తీరని అన్యాయం జరుగుతుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిగుర్ల శ్రీనివాస్ తెలిపారు గురువారం కరీంనగర్ లో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాల్లో ఏ డబ్ల్యు కోటాను 10 శాతం అమలు చేయడం వల్ల ఎస్సీ ఎస్టీ బీసీలతో పాటు ఓపెన్ కేటగిరి అభ్యర్థులకు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు జబల్పూర్ హైకోర్టులో కేసు నంబర్ 9692/2021 కు సంబంధించి 2024 లో తీర్పునిచ్చిందని అన్నారు అయితే ఈ కేసు మొత్తం ప్రభుత్వ ఉద్యోగాల్లో 50 శాతం రిజర్వేషన్ల కింద మిగిలిన 50 శాతం ఉద్యోగాల్లో 10 శాతం కేటాయించాలని తీర్పునిచ్చినట్లు గుర్తు చేశారు కానీ తెలంగాణలో మొత్తం ఉద్యోగాలలో 10% బిడబ్ల్యూస్ రిజర్వేషన్ అమలు చేస్తుండడం వల్ల మొత్తానికే మోసం వస్తుందని తెలంగాణలో బీడబ్ల్యూస్ కోటాను ఎత్తివేయాలని అన్నారు.

## నేడే విద్యుత్ చార్జీల పెంపుపై
## వైయస్సార్సీపి తలపెట్టిన ర్యాలీలు విజయవంతం చేయండి
## మండల కన్వీనర్ డి యల్ యంజరే గౌడు



గుడిబండ డిసెంబర్ 26 జనం రిపోర్టర్: వైయస్ఆర్ సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు నేడే జరిగే విద్యుత్ చార్జీలు బాదుడే బాదుడుపై విద్యుత్ పోరుబాట ఈ సందర్భంగా మండల కన్వీనర్ డి యల్ యంజరేగౌడు మాట్లాడుతూ విద్యుత్ బిల్లులు పెంచనంటూ ఎన్నికల ప్రచారంలో సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీని విస్మరించి ప్రజల నెత్తిన రూ.15 వేల కోట్ల భారం మోపారని ఆగ్రహం వ్యక్తం చేశారు తలపెట్టిన ర్యాలీలు,వినతిపత్రాల సమర్పణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గ పరిధిలోని విద్యుత్ కార్యాలయం నందు ధర్నా చేపట్టనున్న సర్పంచ్లు,ఎంపిటిసిలు, మండలనాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల,ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

## నేడు విద్యుత్ కార్యాలయాల వద్ద ఆందోళన: అంబటి



పొన్నూరు డిసెంబర్ 26. జనం రిపోర్టర్: కూటమి ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని పొన్నూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. గురువారం పొన్నూరు పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.6నెలల కూటమిపాలనలో ప్రజలపై 15,485 కోట్ల విద్యుత్ భారం మోపిందని పేర్కొన్నారు.అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు శుక్రవారం వైఎస్ఆర్సిపి పార్టీతో పాటు ప్రజలు ప్రజాసంఘాల నాయకులు ఆందోళన చేపట్టి విద్యుత్ అధికారులకు మెమోరాండం ఇస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో పొన్నూరు ఎంపీపీ భవనం పద్మలీల, ఏం సి అధ్యక్షుడు ఆకుల వెంకటేశ్వరరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ బోనిగల వేణు ప్రసాద్, మైనార్టీ నాయకుడు షేక్ , పలువురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

## పేదల పెన్నిధి వీఎం రంగా: జిల్లా జనసేన నేత గాదే



పొన్నూరు డిసెంబర్ 26. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా,పొన్నూరు ప్రజా నాయకుడు ఎదురులేని మనిషి ఆఖరి నిమిషం వరకు ప్రజా సమస్యలపై పోరాడినా జననేత స్వర్గీయ వంగవీటి మోహన రంగా ఆదర్శనీయుడని జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు గాదే వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం వీఎం రంగా 36వ వర్ధంతిని పుష్కరించుకొని పొన్నూరు పట్టణంలోని రామ మందిరం దగ్గర ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు..

## ఆటల్ బిహారి వాజ్ పాయ్ శత జయంతి ఉత్సవాలు...

### పాఠశాల ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించిన మిట్టపల్లి సతీష్...



రామగుండం /డిసెంబర్ 26(జనం రిపోర్టర్): భారతరత్న భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్ పాయ్ శతజయంతి సందర్భంగా, రామగుండం నియోజకవర్గంలోని ఎన్టిపిసి మండల శాఖ అధ్యక్షులు మిట్టపల్లి సతీష్ ఆధ్వర్యంలో... అన్నపూర్ణ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో శ్రమనుభవ శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల పరిసర ప్రాంతంలో వున్నా చెత్త, పిచ్చి మొక్కలను తీసివేసి పరిశుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేరుగు హన్మంత్ గౌడ్ హాజరయ్యారు. సంధ్యారాణి మాట్లాడుతూ.. గొప్ప రాజనీతజ్ఞుడు అంకితభావంతో పనిచేసిన నాయకులు, తను ప్రధానిగా ఉన్నప్పుడు ఎంతటి కఠిన సమస్య అయినా తన ఆలోచన విధానంతో పరిష్కారం చేసిన వ్యక్తిగా, ప్రపంచ దేశాలలో మన్ననలు పొందారని అన్నారు. అజాత శత్రువుగా దేశహితమే ధ్యేయంగా వ్యక్తిత్వం కనబరిచిన మహెూన్నత నాయకులు వాజ్ పాయి అని,పరిసరాల శుభ్రతతో మన మానసిక శుభ్రతా ముఖ్యమని తెలియచేసినవారన్నారు. నేడు వారి స్ఫూర్తి తో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన స్వచ్ఛ భారత్ దేశంలో విజయవంతం గా నడుస్తుందని అన్నారు. మేరుగు హన్మంత్ గౌడ్ మాట్లాడుతూ.. వాజ్ పాయ్ బ్రహ్మచారిగా జీవితం మొత్తం ఈ దేశానికి అంకితం చేసిన మహనీయులు అని అన్నారు. తన వాక్ ధాటితో పాలక పక్షామేకాకుండ, ప్రతిపక్షాలను కూడా పార్లమెంట్ లో ఆశ్చర్యచేకూతులను చేసేవారు అని, తాను నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు నిలిచినా వ్యక్తి అని, వాజ్ పాయ్ ఆదర్శంగా నేడు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఎన్ని అవంతరాలు ఎదురైనా పార్టీ పటిష్టతకు పని చేస్తూ, బీజేపీని అజేయ శక్తిగా ప్రపంచంలోనే పెద్దపార్టీగా చేసారాన్నారు. దాని వెనుక వాజపేయ్, అద్వానీ లాంటి వారి కృషి ఏంతో వుందని తెలిపారు. వాజ్ పెయి తన రచనలతో ఎన్నో పుస్తకాలు వ్రాసారు అని ,ఇప్పుడు ప్రాచుర్యం లో చాలా వున్నాయి అని వాటిని చదివి నేటి యువత స్ఫూర్తి పొందాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నాయకులు గాండ్ల ధర్మపురి, కోమల మహేష్,తోట కుమారస్వామి,కొండపర్తి సంజీవ్, మండల అధ్యక్షులు కోడూరి రమేష్, గుండబోయిన భూమయ్య, నాయకులు సిలివేరి అంజి, తిరుపతి,సత్యానారాయణ, పల్లికొండ నర్సింగ్, ఇదునూరి చిరంజీవి, లింగస్వామి, దామరకుంట గణేష్, పల్లికొండ భూమయ్య, పల్లికొండ రమేష్, ఇదునూరి శ్రీకాంత్, కుందారపు నరేష్, కీసరి సాయి, వినయ్, మచ్చ విశ్వస్, చిరంజీవి, ఆకాష్ గౌడ్, పాల్గొన్నారు.

## న్యూడెమోక్రసీ పార్టీల విలీన సబ ను జయప్రదం చేయండి.....

### మేరుగు చంద్రయ్య, జిల్లా అధ్యక్షులు అఖిల భారత రైతు-కూలీ సంఘం ఏఐకే ఎంఎస్....



రామగుండం /డిసెంబర్ 26(జనం రిపోర్టర్): పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు, పార్టీ మండల కార్యదర్శి కొల్లూరి మల్లేష్ అధ్యక్షతన డిసెంబర్ 28న. హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో న్యూడెమోక్రసీ పార్టీల విలీన సభను జయప్రదం చేయాలని కోరుతూ, రామగుండం అంబేద్కర్ చౌక్ వద్ద వాల్ పోస్టర్ల ఆవిష్కరణ చేయడం జరిగింది, అనంతరం "ఏ ఐ కే ఎం ఎస్" జిల్లా అధ్యక్షులు మేరుగు చంద్రయ్య హాజరై మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో ఈ దేశంలో మత విద్వేషాలు, దోపిడి పీడన లేని వ్యవస్థకై పోరాడుతున్న విప్లవ సంస్థల ఐక్యత అత్యంత అవసరమని, ఇందులో భాగంగానే రెండు న్యూడెమోక్రసీ పార్టీలు ఐక్యమై విలీన సభను 2024.డిసెంబర్.28న.జరుపుకుంటున్నయని దీనికి ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ విలీన సభకు ప్రధాన వక్తగా సీపీఐ ఎం-ఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి దర్శన్ సింగ్ ఖట్కర్ హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో "పి వై ఎల్" రాష్ట్ర నాయకులు ఆరుమూళ్ళ తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షుడు సమ్మెట తిరుపతి, అఫ్జల్, రాజు, రమేష్, మల్లయ్య, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా వాసి ఎబివిపి స్టూడెంట్ ఫర్
## సేవా స్టేట్ -కో కన్వీనర్ గా సందనవేణి ఒమేష్....



రామగుండం /డిసెంబర్ 26(జనం రిపోర్టర్): సిద్దిపేట జిల్లా లో డిసెంబర్ 23, 24, 25 తేదీలలో జరిగిన ఏబివిపి 43వ. రాష్ట్ర మహాసభలలో అనేక రకాల సమస్యలపై విద్యారంగ స్థితి, రాష్ట్ర స్థితి, నిరుద్యోగ స్థితి పై తీర్మానాలు చేసి అనంతరం నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని వివిధ ఆయామాల కన్వీనర్ లను ప్రకటించడం నియమించడం జరిగింది. ఈ యొక్క ఏబీవీపీ నూతన రాష్ట్ర కార్యవర్గంలో ఎలిగేడు మండలం దులికట్ట గ్రామానికి చెందిన సందనవేణి ఒమేష్ ని - స్టేట్ -కో కన్వీనర్ గా ఏబివిపి రాష్ట్ర అధ్యక్షుడు జానారెడ్డి ప్రకటించడం జరిగింది.ఓమేష్ గతంలో నిర్వహించిన బాధ్యతలు కళాశాల కార్యదర్శిగా, పెద్దపల్లి నగర సంయుక్త కార్యదర్శిగా జిల్లా కేంద్ర జోనల్ ఇన్చార్జిగా ఎలిగేడు మండల సంపర్క కేంద్ర కన్వీనర్ గా జిల్లా హాస్టల్ కన్వీనర్ గా ఎస్ ఎఫ్ ఎస్ జిల్లా కన్వీనర్ గా ,బాధ్యతలు నిర్వహించారు. విజయవంతంగా చేపట్టినట్లు జానారెడ్డి తెలిపారు. నియామకం పట్ల పెద్దపెల్లి జిల్లా కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఓమేష్ మాట్లాడుతూ, సమస్త నాకు అందించినటువంటి బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా సమాజానికి రాత్రి పగలు అనకుండా సేవ చేసేటువంటి ప్రయత్నం చేస్తానని అన్నారు. విద్యారంగ సమస్యలపై నిరంతరం ఉద్యమాలు చేస్తూ, విద్యారంగ సమస్యలపై పోరాడుతామని తెలియజేశారు. నాపై నమ్మకంతో స్టూడెంట్ ఫర్ సేవా రాష్ట్ర ఎస్ ఎఫ్ ఎస్ కో కన్వీనర్ గా బాధ్యతలు ఇచ్చినటువంటి రాష్ట్ర శాఖ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## వంగవీటి మోహన రంగా 36 వర్ధంతి ఘన నివాళి



పొన్నూరు డిసెంబర్ 26. జనం రిపోర్టర్: విజయవాడ తూర్పు మాజీ శాసనసభ్యులు వంగవీటి మోహన రంగా 36 వర్ధంతి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, అఖిల భారత గౌడ సంఘం గుంటూరు జిల్లా యువత అధ్యక్షుడు, తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేత, పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ నేత కందుల వేణు వర్ధన్ ఘనంగా నిర్వహించారు. మంగళవారం తెనాలి మారిస్ పేట ఆయన నివాసం వద్ద వంగవీటి మోహన రంగా చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం కందుల వేణు వర్ధన్ మాట్లాడుతూ వంగవీటి మోహన రంగా నేటికీ మనకు దూరమై 36 సంవత్సరాలు గడిచినప్పటికీ ప్రజల హృదయాలలో సుస్థిరమైన స్థానాన్ని ఏర్పాటు చేసుకున్న ఘనత ఒక్క వంగవీటి మోహన రంగా కే దక్కిందని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా విజయవాడ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు గా పేద ప్రజలకు విశేష సేవలు అందించిన వంగవీటి మోహన రంగా వంగవీటి మోహన రంగా కీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా ప్రజలు విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారంటే వారి యొక్క ఖ్యాతి గొప్పతనం చెప్పుకోవడం చాలా గర్వకారణమన్నారు. వంగవీటి మోహన రంగా ఆశయాలు ఫలించే ఇచ్చేవరకు ఈ ఆంధ్రరాష్ట్రంలో వంగవీటి మోహన రంగా అభిమానులు ఆయన జయంతి,వర్ధంతి కార్యక్రమాలు చేయాలని మనసుపూర్తిగా కోరుకుంటున్నాను అనీ కందుల వేణు వర్ధన్ తెలిపారు.

## విప్లవకారుల ఐక్యతతో ప్రజా ఉద్యమాన్ని బలోపేతం చేద్దాం...!

**బి అశోక్ సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ మంథని డివిజన్ కార్యదర్శి....**



రామగుండం /డిసెంబర్ 26(జనం రిపోర్టర్): ఈనెల 28న. హైదరాబాద్. లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ రెండు పార్టీల విలీన సభ జరుగుతుంది. విలీన సభను న్యూ డెమోక్రసీ పార్టీ శ్రేణులు, విప్లవ అభిమానులు అందరూ సభకు హాజరై జయప్రదం చేయాలని కోరుతూ, కూసుమంచిలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. కార్యక్రమం లో సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ. మంథని డివిజన్ కార్యదర్శి . బి అశోక్ మాట్లాడుతూ, ఎంతో మంది అమర వీరులు భూమి, భుక్తి, విముక్తి కోసం, నూతన ప్రజాస్వామ్య విప్లవం కోసం తమ ప్రాణాల నడిపించారని ఆ అమరవీరుల స్ఫూర్తితో దేశంలోని విప్లవకారులందరూ ఐఖ్యం కావాలని, ప్రజల పక్షాన పోరాడే రెండు న్యూ డెమోక్రసీ పార్టీలు ఈనెల 28న. హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో విలీన సభ జరుగుతుందని, సభను జయప్రదం చేయాలని విప్లవ పార్టీల ఐక్యతతో బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించవచ్చని అన్నారు.ఈ యొక్క విలీన సభ ను జయప్రదం చేయాలని విప్లవ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఫ్ టీయు నాయకులు ఈ.లింగయ్య, కె. రాజేశ్వరి, రామగిరి మదనమ్మ, గుడిసెల స్వామి, గుడిసెల కొమురమ్మ, అక్కపాక రాయమల్లు, పెద్దలు లక్ష్మి, రజిత, ఎం. కాంతయ్య, నరేష్. తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సు

రేపల్లె /డిసెంబర్ 26(జనం రిపోర్టర్): రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసిందని తాసిల్దార్ మొర్ల శ్రీనివాసరావు తెలియజేశారు గురువారం మండలంలోని రాజుకలవ్వా మరియు లంకెవనిదిబ్బ గ్రామంలో తాసిల్దార్ రేపల్లె వారి అధ్యక్షతన గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహించడమైనది. ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామంలో ఏ రైతు కన్నా భూ సమస్యలు ఉంటే అర్జీ రూపంలో సదస్సుకు అందజేయాలని తెలియజేశారు సదస్సులో వచ్చిన సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమమునకు రేపల్లె తాసిల్దారు , ఆర్ ఐ రాంబాబు మండల్ లెవల్ ఆఫీసర్లు మరియు సచివాలయ సిబ్బంది అందరూ హాజరై ఉన్నారు...

## చెరగని ముద్ర వేసుకున్న వంగవీటి: అంబటి



పొన్నూరు డిసెంబర్ 26. జనం రిపోర్టర్: పొన్నూరు పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా 36వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ ఆ పార్టీ శ్రేణులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా పేద,బడుగు,బలహీన వర్గాల కోసం అశువులు బాశాడని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆనాటి అధికార ప్రభుత్వం కుటిల రాజకీయాలకు బలైపోయిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆటోనగర్ ఏరియాలో కత్తితో దాడి, ఒకరికి గాయాలు...

రామగుండం /డిసెంబర్ 26(జనం రిపోర్టర్): ఎన్టిపిసి స్థానిక ఆటోనగర్ ఏరియాలో ఎం.డి గాలిబ్ అనే వ్యక్తిపై, ఫిరోజ్ అనే వ్యక్తి కత్తితో దాడి చేయడంతో ఎం.డి గాలిబ్ అనే వ్యక్తికి గాయాలు ఆసుపత్రికి తరలింపు, దర్యాప్తు చేపట్టిన ఎన్టిపిసి ఎస్ఐ ఉదయ్ కిరణ్.

## పట్టణ నిరుపేదలు నివేశన స్థలాలకు దరఖాస్తు చేసుకోవాలి



రేపల్లె డిసెంబర్ 26 జనం రిపోర్టర్: పట్టణ నిరుపేదలు నివేశన స్థలాలకు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు తెలిపారు. స్థానిక కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు భూమిలేని నిరుపేదలు నివేశన స్థలాల కొరకు సచివాలయాలలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలు రూపొందించిందని చెప్పారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డుతో అర్హులైన లబ్ధిదారులు సంబంధిత సచివాలయాలకు వెళ్లి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. పట్టణ నిరుపేదలకు రెండు సెంట్లు గ్రామీణ ప్రాంత నిరుపేదలకు మూడు సెంట్లు నివేషణ స్థలం ఇచ్చేందుకు ప్రభుత్వం దరఖాస్తుల ఆహ్వానిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సొంత ఇల్లు లేని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే పట్టణంలోని పారిశుద్ధ కార్మికులకు ప్రజలు సహకరించాలని సూచించారు రోడ్లపై చెత్తను వేయకుండా ఉండాలన్నారు పారిశుధ్య కార్మికులు ఇంటింటికి వచ్చి చెత్తన సహకరిస్తారని చెప్పారు. చెత్త సేకరణకు వచ్చినప్పుడు మాత్రమే ఇళ్లల్లో ఉన్న వ్యర్ధాలను వారికి వేయాలని రోడ్లపై వేయకూడదని %అ%సూచించారు. పట్టణంలో పారిశుద్ధ మెరుగుపరిచే చర్యల్లో ప్రజలు భాగస్వాములు కావాలని సూచించారు. రక్షిత తగునీటి సరఫరా కూడా ఎటువంటి అంతరాయం లేకుండా పట్టణ ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు పారిశుధ్య నివారణకు కృషి చేయాలని కోరారు.

# వంగవీటికి మోహనరంగాకు ఘన నివాళులు

రేపల్లె డిసెంబర్ 26 జనం రిపోర్టర్: స్వర్గీయ వంగవీటి మోహన రంగా ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తి దాయకమని జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ అన్నారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో కూటమి నేతల ఆధ్వర్యంలో వంగవీటి మోహన్రంగా 36వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళిత, బడుగు, బలహీనవర్గాల సమస్యలపై నిరంతరం పోరాడిన గొప్ప నాయకుడు రంగా అని కొనియాడారు. కులమతాలకు అతీతంగా విజయవాడలో ఉన్న కార్మికుల సమస్యలపై పోరాడిన యోధుడని గుర్తు చేసుకున్నారు. భూమి లేనివారికి భూ పంపిణీ, చెయ్యాలని, అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం పోలీసు క్రూరత్వానికి వ్యతిరేకంగా ప్రజా పోరాటాలు చేశారని చెప్పారు. రంగా తన రాజకీయ జీవితంలోఎక్కువ భాగం సామాజిక న్యాయ సమస్యలపై దృష్టి సారించారని చెప్పారు. విజయవాడలోని గిరిపురం నివాసితులకు భూ పట్టాలు పంపిణీ చేయాలని వాదించిన మహా నేత అని వంగవీటి అని కొనియాడారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు పట్టాభి రామారావు, బిజెపి నాయకులు రామరాజు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో :

స్వర్గీయ వంగవీటి మోహనరంగా 36వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఓల్డ్ టౌన్ లో ఉన్న రంగా విగ్రహానికి వైఎస్ఆర్ కాంగ్రెస్





పార్టీ కన్వీనర్ కరేటి శేషగిరి, పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వార్డ్ కౌన్సిలర్ చదలవాడ శ్రీనివాసరావు మున్సిపల్ వైస్ చైర్మన్ గుజ్జర్ల మూడీ ప్రశాంత్ కుమార్ చిమటా బాలాజీ చిత్రాల ఓబేదు షేక్ అబ్దుల్ ఖద్దూస్ లీయకత్ భాషలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ రాజకీయాల కంటే ప్రజాసేవకు అంకితమైనటువంటి గొప్ప నాయకుడు వంగవీటి మోహనరంగా అని కొనియాడారు ..

వంగవీటి మోహన రంగా అభిమానుల ఆధ్వర్యంరంగా

వంగవీటి మోహన రంగా పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎర్రలేని కృషి చేశారని మాజీ వైయస్సార్సీపి పట్టణ అధ్యక్షులు గద్దం రాధాకృష్ణమూర్తి అన్నారు గురువారం పాతపట్నంలో ఉన్న వంగవీటి మోహన్రంగా విగ్రహానికి వారి అనుచరకణం పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఇండ్ల పట్టాల కోసం ధర్నా చేస్తుంటే అప్పటి ప్రభుత్వం కోట్రపూరితంగా రంగాను రాత్రి సమయంలో ఖర్చు చేయడం జరిగిందని ఇది జరిగి నేటికీ 36 సంవత్సరాలు అయిందన్నారు రంగా చూపిన మార్గంలో నడుచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అల్లం శెట్టి శ్రీనివాసరావు బేతపూడి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

వంగవీటి మోహన రంగా వంటి గొప్ప నాయకులు, నిబద్ధత కలిగిన నాయకులు ప్రస్తుతం లేరని కాంగ్రెస్ పార్టీ నాయకులు మోపిదేవి శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండలంలోని పేటేరు గ్రామంలో వంగవీటి మోహనరంగా 36వ వర్ధంతి సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ వంగవీటి




మోహన్రంగా పేద బడుగు బలహీన వర్గాలకు వారి అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారన్నారు ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు

## అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం



రేపల్లె డిసెంబర్ 26 జనం రిపోర్టర్: ఆపదలో ఉన్న వారికి తమ వంతు సహాయ, సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని జనసేన పార్టీ నాయకులు, జర్నలిస్ట్ అల్లంశెట్టి నరేష్ బాబు అన్నారు. మండలంలోని ఉప్పూడి పంచాయతీ ఊలుపాలెం గ్రామంలో ఇటీవల సంభవించిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన దోనేపూడి మోహనరావు కుటుంబాన్ని అయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో మోహన్ రావుకు చెందిన పూరిల్లు పూర్తిగా దగ్ధమైందన్నారు. ప్రమాదంలో చిన్న పిల్లలతో, కట్టుబట్టలు, మోహనరావు కుటుంభం బయటపడి ప్రాణాలు దక్కించుకున్నారు. మోహనరావు కుటుంబానికి రూ. 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసారు. బాధిత కుటుంబానికి జనసేన పార్టీగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## ములుకుదురులో పొలం పిలుస్తుంది....



పొన్నూరు డిసెంబర్ 26. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు మండలంలో ములుకుదురు, మాచవరం గ్రామాలలో గురువారం పొన్నూరు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దేగల వెంకట్రామయ్య పాల్గొని మాట్లాడుతూ పంట బీమా కార్యక్రమం రైతులకు వివరించారు. మినుము, పెసర, జొన్న, మొక్కజొన్న పంటలకు నామమాత్రపు ప్రీమియం రైతులు చెల్లించి పంట బీమా పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ అవకాశం ఈనెల 31 వ తారీకు వరకు ఉన్నదని తెలియజేశారు. పంట బీమా నమోదు చేసుకునే రైతులందరూ రైతు సేవా కేంద్రం సిబ్బంది నుండి అంట సాగు దారు పత్రం తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది పి తిరుపతమ్మ , డివి సుబ్బారావు , సురేష్ బాబు హాజరైనారు.

## ఖని లో ఘనంగా జరిగిన సిపిఐ శత వార్షికోత్సవాలు....



రామగుండం/డిసెంబర్ 26(జనం రిపోర్టర్): భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శత ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో శత వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. శత వార్షికోత్సవాల ప్రారంభాన్ని పురస్కరించుకొని, భాస్కరరావు భవన్లో సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కే.కనకరాజ్ ప్రధాన చౌరస్తాలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ గోషిక మోహన్లు అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కే.కనక రాజ్ ,సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లా గౌడ్ కేంద్ర కార్యదర్శి కామ్రేడ్ కే.స్వామి లు మాట్లాడుతూ.. భారత కమ్యూనిస్టు పార్టీ భారత గడ్డపై 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని వందవ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంలో నగర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, సిపిఐ పార్టీ 1925 డిసెంబర్ 26న. ఉత్తరప్రదేశ్లోని కాన్పూర్లో ఆవిర్భవించిందని నాటి నుండి నేటి వరకు ప్రజా పోరాటంలో అలుపెరుగని పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. స్వతంత్రానికి పూర్వం ఆవిర్భవించిన కమ్యూనిస్టు పార్టీ సంపూర్ణ స్వతంత్రం కావాలని నినదించిందని, నాటి స్వతంత్ర పోరాటం నుండి తెలంగాణ సాయుధ పోరాటం మలిదశ తెలంగాణ పోరాటం వరకు కమ్యూనిస్టు పార్టీ పోరాటం చరిత్రను నిలిచిపోతుందని పేర్కొన్నారు. భూమికోసం, భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం పోరాడే ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో 4,500 మంది యువ కమ్యూనిస్టులను



కోల్పోయిన మొక్కవోని ధైర్యంతో పోరాట జెండాను విడువని కమ్యూనిస్టు పార్టీ వేల గ్రామాల్లో 10 లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిందని గుర్తు చేశారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ఐదు డివిజన్లో నుండి సిపిఐ బరిలో నిలవడం ఉందని, ప్రజల ఆదరించి ఐదు డివిజన్లోనికి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. శత వార్షికోత్సవాలను పురస్కరించుకొని రామగుండం నగరంలో భాస్కరరావు భవన్, ప్రధాన చౌరస్తా , ఎల్బీనగర్, లెనిన్ నగర్, కస్తూరిబాయ్ నగర్, ఫైవ్ ఇంక్లైన్ కాలనీ, బస్టాండ్ కాలనీ ,పవర్ హౌస్ కాలనీ, జనగామ , కొత్త కూరగాయల మార్కెట్ తో పాటు పలు డివిజన్లో సిపిఐ జెండాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ డబ్ల్యూ బ్రాంచి కార్యదర్శి కామ్రేడ్ ఆరేల్లి పోషం, సిపిఐ నగర సహాయ కార్యదర్శి తాళ్లపల్లి మల్లయ్య ,మడికొండ ఓదేమ్మ, మాటెటి శంకర్ ,మార్కపురి సూర్య, టీ.రమేష్ కుమార్, పడాల కనకరాజు, రేణిగుంట్ల ప్రీతం, శనిగరపు చంద్రశేఖర్ సిరిసిల్ల మల్లేష్ ,రేణుక,తిరుమల, బోడగుంట కనకయ్య, గంగారపు చంద్రయ్య, జగన్, అబ్దుల్ కరీం, ఆసాల నవీన్, రాజమ్మ, విజయ, నర్మద, సంబోదు కొమరయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి కు కృతజ్ఞతలు తెలిపిన చిగుతుర్పి గ్రామస్థులు



గుడిబండ డిసెంబర్ 26 జనంరిపోర్టర్: మడకశిర ఎమ్మెల్యే,టిటిడి బోర్డు మెంబర్ ఎమ్మెస్ రాజు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి వారి సహకారంతో గుడిబండ మండలం చిగుతుర్పి గ్రామంలో కొత్త బోరు వేయించడం జరిగింది అందుకు కొత్త పంపు మోటార్ బిగించారు వారికి చిగతూర్పి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు,మాజీ ఎంపిటిసి భోజరాజు తిమ్మన్న, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ హరిష్ పంచాయతీ సెక్రెటరీ అజయ,ఎన్ ఆర్ రంగనాథ్,శ్రీధర్,నాగలింగప్ప నాగరాజు,కృష్ణమూర్తి,ముద్లప్ప,మోహన్ బి ఎస్ చంద్రప్ప,లక్ష్మీ నరసప్ప,దేవరాజు,తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు చిగతూర్పి గ్రామస్తులు పాల్గొన్నారు.

## జాతీయ అవార్డు గ్రహీత మద్దెల దినేష్ ను సత్కరించిన, ఆర్జీ 2 ఏఐటియుసి నాయకులు....



రామగుండం/డిసెంబర్ 26(జనం రిపోర్టర్): దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ను బహుజన సాహిత్య అకాడమీ జాతీయ సంస్థ ఆధ్వర్యంలో... డిసెంబర్ 15న. ఢిల్లీ లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు ఇచ్చిన సందర్భంగా సిపిఐ శత వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం 8వ.కాలనీ ఏఐటియుసి కార్యాలయం లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో దినేష్ ను పూల బోకె అందించి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత దినేష్ మాట్లాడుతూ.. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న అట్టడుగు వర్గాల ప్రజల సంక్షేమం కోసం, వారి హక్కుల కోసం పోరాడుతున్న నన్ను బహుజన సాహిత్య అకాడమీ జాతీయ సంస్థ నా సేవలను గుర్తించి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరు తో నేషనల్ అవార్డు ఇవ్వడం సంతోషం గా ఉందని, ఈ అవార్డు స్వీకరించడం వల్ల నాపై



మరింత సామాజిక బాధ్యత పెరిగిందని ఆయన అన్నారు. ఈ ప్రాంత ప్రజల సహకారం తో అవార్డు రావడం జరిగిందని ఆయన అన్నారు. ఏఐటియుసి నాయకులు బుర్ర తిరుపతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐటియుసి కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్ ప్రకాశ్, నాయకులు రాజారత్నం, జీగురు రవిందర్, అన్నారావు, ఎం.ఎ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 4వ తేదీన శ్రీ గోదాదేవి శ్రీ మహాలక్ష్మీదేవి సమేత శ్రీ ప్రసన్న రంగనాధ స్వామి కళ్యాణం

**శ్రీ సౌమ్యనాథ ఆలయంలో కళ్యాణ పోస్టర్లు ఆవిష్కరణ**



నందలూరు, డిసెంబర్ 26, జనం రిపోర్టర్: అన్నమయ్య జిల్లా రాజంపేట ఆండాళ్ భక్త సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ గోదాదేవి శ్రీ మహాలక్ష్మీదేవి సమేత శ్రీ ప్రసన్న రంగనాధ స్వామి కళ్యాణ మహోత్సవం 4 తేది శనివారం ఉదయం రాజంపేట బైపాస్ రోడ్ లోని కళాంజలి గార్డెన్స్ లో నిర్వహించ నున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం కళ్యాణ పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ఆండాళ్ భక్త సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ వేద పండితులు అక్కరాజు శశిధర్ శర్మ నేతృత్వంలో కళ్యాణ మహోత్సవం వేద మంత్రములతో మంగళ వాయిద్యాల మధ్య అన్నమాచార్య సంకీర్తనలతో భక్తుల గోవింద నామ స్మరణల మధ్య అంగరంగ వైభవంగా కళ్యాణం జరుపనున్నట్లు తెలిపారు. ఉదయం షోడశోప చారములతో గోపూజ,తులసి పూజ,విష్ణు సహస్ర నామ పారాయణం,స్వామి వారికి అమ్మవారికి ఎదుర్కోలు మహోత్సవం అనంతరం ఉదయం 10-45 ని?ల నుండి శ్రీ గోదా మహాలక్ష్మి సమేత రంగనాథ స్వామి కళ్యాణం నిర్వహించనున్నారు. కళ్యాణం లో పాల్గొనే పెండ్లి కాని యువతీ,యువకులకు సర్వదోష ములు తొలగి సత్వర వివాహం జరగాలని, వారికి కళ్యాణ వేదిక వద్ద కళ్యాణ కంకణములు ఇవ్వ నున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ కు చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక గాయకులు తెలుగు గిన్నిస్ బుక్ రికార్డు గ్రహీత గురుశ్రీ వెంకటేశ్వర్లు, కోటపాటి గోవిందదాసు తన బృందంతో అన్నమాచార్య సంకీర్తనలు ఆలపించనున్నారు. భక్తాదులందరూ స్వామి వారి కళ్యాణం తిలకించి కార్యక్రమం జయప్రదం చేయ వలసినదిగా నిర్వహకులు కోరారు.

## డీజేఎఫ్ రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరణ....




రామగుండం/డిసెంబర్ 26(జనం రిపోర్టర్): జర్నలిస్టుల హక్కుల సాధనలో అలుపెరగని పోరాటం చేస్తూ రాష్ట్రంలో అతి పెద్ద పాత్రికేయ సంఘంగా ఉన్న డీజేఎఫ్ తెలంగాణ రాష్ట్ర మహాసభను జనవరి10.2025 శుక్రవారం కరీంనగర్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర డీజేఎఫ్ శాఖ ఆధ్వర్యంలో... నిర్వహించనుండటం సంతోషించదగ్గ విషయం. ఈ సభకు ప్రతీ డీజేఎఫ్ సభ్యులు, సంఘ రాష్ట్ర, జిల్లా, మండల నేతలతోపాటు ప్రతీ పాత్రికేయుడు అత్యధిక సంఖ్యలో హాజరై మద్దతు ఇవ్వవల్సిందిగా పేరుపేరునా మనవి. ఈసభను ఉద్దేశించి గురువారం రోజు చెన్నూరు పట్టణంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణారెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు మోటపల్కుల వెంకట్ ,రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు.కోల శ్రీనివాస్. ఆదేశాలమేరకు పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మాసాని రామేశ్, ప్రధాన కార్యదర్శి తుంగ రమేష్ , కార్యదర్శి తగరం వెంకటేష్, సభ్యులు మోహన్, సాయి,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప మహా పాడి పూజ

పాల్గొన్న తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



కోట్ పల్లి డిసెంబర్ 26(జనం రిపోర్టర్): కోట్ పల్లి మండల కేంద్రంలో మాజీ మత్స్యశాఖ సంఘం అధ్యక్షులు నక్కల బందయ్య, మాజీ సర్పంచ్ నక్కల విజయలక్ష్మి, గృహంలో అయ్యప్ప మహా పడి పూజను ఘనంగా నిర్వహించారు. స్వాములు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అయ్యప్ప స్వామి నామస్మరణతో మారుమోగింది . అయ్యప్ప భక్తి పాటలు, పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో కోట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, మాజీ జెడ్పిటిసి ధారాసింగ్, మాజీ జెడ్పిటిసి సంతోషా రాజు, మాజీ సర్పంచ్ జ్ఞానేశ్వర్, రవి గౌడ్, సురేందర్ రెడ్డి, మైపాల్ రెడ్డి, ఘాజీపూర్ నారాయణరెడ్డి, మంబాపూర్ శ్రీనివాస్ రెడ్డి, జితేందర్ రెడ్డి, చిత్ర శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వంగవీటి కి నివాళులు.



**/డిసెంబర్ 26(జనం రిపోర్టర్):** గుంటూరు పట్టణం నెహ్రు నగర్ లో శ్రీ వంగవీటి మోహన రంగా గారి వర్ధంతి సందర్భంగా రంగా గారికి గుంటూరు టీడీపీ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మహమ్మద్ నసీర్ అహ్మద్ గారు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు మహిళ సెక్రటరీ శ్రీమతి గుడిపల్లి వాణి, గుడిపల్లి నవీన్ కృష్ణ కన్నా అడ్వకేట్,జనసేన జిల్లా ఉపాధ్యక్షురాలు బిట్రగుంట మల్లిక,కార్పోరేటర్ అయిశెట్టి కనకదుర్గా శ్రీనువాస్,పులిగడ్డ నాగేశ్వరరావు,కల్లకంటి త్రిపుర,కాలం ముకుందరావు,బత్తిన శంకర్,యద్దల రయేష్, వేములకొండ శ్రీనువాస్, వి.వినోద్,రామప్రభు, బలరాం ,తెలుగుదేశం పార్టీ జనసేన నాయకులతో కలిసి ఘన నివాళులు అర్పించారు.

# పోగొట్టుకుపోయిన ఫోన్ ను అప్పగించిన పోలీసులు




కోట్ పల్లి డిసెంబర్ 26 (జనం రిపోర్టర్): కోట్ పల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గత 25 రోజుల క్రితం పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను పోలీసులు ఫిర్యాదు దారునికి అప్పగించిన సంఘటన కోట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. ఎందుకు సంబంధించిన వివరాలు ఎలా ఉన్నాయి... కోటపల్లి గ్రామానికి చెందిన మంగలి వెంకటేశం 01.12.2024 నాడు తన ఒప్పో ఫోను కొట్టపల్లి బస్టాండ్ ప్రాంతంలో పోగొట్టుకున్నాడు. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సీఈఆర్ పోర్టల్ ద్వారా దర్యాప్తు ప్రారంభించి పోగొట్టుకున్న సెల్ ఫోను పట్టుకొని బాధితుడికి గురువారం పోలీస్ స్టేషన్ లో అప్పగించారు.

# సిబ్బందికి పలు సూచనలు చేసిన నగరంపాలెం సిఐ నజీర్ బేగ్.



**/డిసెంబర్ 26(జనం రిపోర్టర్):** గుంటూరు పట్టణం నగరం పాలెం పోలీస్ స్టేషన్ సిబ్బందికి స్టేషన్ సీఐ పలు సూచనలు చేసినారు.వాటిలో ముఖ్యంగా గంజాయి, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం, రౌడీ షీటర్స్ గురించి, అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. ప్రజలు అర్ధరాత్రి సమయాలలో రోడ్లపై అనుమానంగా తిరిగే వారిని గుర్తించి ఆ సమాచారాన్ని పోలీస్ స్టేషన్ కి అందించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రామాంజనేయులు, రబ్బాని, సలాం మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ అమ్మవారి గ్రామోత్సవం ప్రారంభం..

జనవరి 19న అమ్మవారి జాతర...

21న అమ్మవారి భారీ అన్న సమారాధన..



మొగల్తూరు డిసెంబర్ 26 జనం రిపోర్టర్: మొగల్తూరు గ్రామ దేవత నడివీది ముత్యాలమ్మ అమ్మవారి గ్రామోత్సవం గురువారం సంప్రదాయపద్ధంగా ప్రారంభమైంది. ప్రతి ఏటా సంక్రాంతి పండుగలో జరిగే అమ్మవారి మహోత్సవం నిర్వహించేందుకు ఆలయ ధర్మకర్తలు ఏర్పాట్లు ప్రారంభించారు. ఇందులో భాగంగా అమ్మవారి జాతర జరిగే వరకు అమ్మవారిని గ్రామంలో అమ్మవారికి గ్రామోత్సవం నిర్వహిస్తారు. బాణసంచా, మేళ తాళాలతో అమ్మవారిని నిలబెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని గుడి వద్ద నుండి రామాలయం సెంటర్ వరకు గ్రామోత్సవం నిర్వహించారు. వచ్చేనెల 19వ తేదీన అమ్మవారి జాతర జరగనుంది. అనంతరం 21వ తేదీ మంగళవారం అన్న సమారాధన కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన జరగనుంది. గ్రామంలోని ప్రతి ఇంటికి కూడా అమ్మవారు వెళ్లి భక్తులను ఆశీర్వదించే విధంగా ప్రతి ఏటా కూడా గ్రామోత్సవం జరుగుతుంది. ఈ నేపథ్యంలో గణాచారి విలేకరులతో మాట్లాడుతూ సంప్రదాయబద్ధంగా ప్రతి ఏటా కూడా అమ్మవారి జాతరను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మొగల్తూరు గ్రామాన్ని అన్ని విధాలుగా శుభం చేకూర్చే విధంగా నడివిడి ముత్యాలమ్మ అమ్మవారు ఆశీస్సులు అందిస్తారని, కాబట్టి భక్తులు తమ ఇంటికి వచ్చే అమ్మవారికి మొక్కు బడులు సమర్పించుకోవాలని ఆలయ ధర్మకర్తలు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వహకులు గురుజు శ్రీనివాస్, పులపర్తి నాయుడు, గణాచారి కేదారాశి, అన్న సమాధాన కమిటీ నాయకులు కుక్కల ఉమా శంకర్, గుండు వీర వెంకట రామ కుమార్, గని, ఉత్సవ కమిటీ నాయకులు సఖినేటిపల్లి ముత్యాలరావు, నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ధనుర్మాసం సందర్భంగా12వ పాశురం

పల్లె డిసెంబర్ 26 జనం రిపోర్టర్: ధనుర్మాసాన్ని పురస్కరించుకొని స్థానిక ఉప్పుడి రోడ్లో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో తెల్లవారుజాము నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ప్రధాన అర్చకులు తెలియజేశారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ

కనైత్తిళజ్ఞత్తెరుమై కన్రుక్కిరజ్గి,
నినైత్తుములై వళియే నిన్రుపాల్ శోర,
ననైత్తిల్లమ్ శేఱాక్కుమ్ నత్చెల్వన్తజ్గాయ్!
పనిత్తలైవీళ నిన్ వాశల్ కడైపత్తి
చ్చినత్తినాల్ తెన్నిలజ్గైక్కోమానైచ్చెత్త
మనత్తుక్కినియానై ప్పాడవుమ్ నీవాయ్ తిఱవాయ్
ఇనిత్తా నెళున్దిరాయ్ ఈదెన్న పేరు అక్కమ్
అనైత్తిల్లత్తారు మఱిన్దేలో రెమ్బావాయ్.
ఈ శ్లోకం భావం తెలియజేస్తూ

లేగ దూడలను తలుచుకొని గేదెలు పాలను నిరాటంకంగా స్రవిస్తూ వున్నాయి. ఆ పాల ధారలతో ఇంటి ప్రాంగణమంతా తడిసి బురదమైపోయింది. ఇంత సంపద కలిగిన గోపాలునికి నీవు చెల్లెలివైతివి. ఓయమ్మా! మేమందరము నీవాకిటకు వచ్చి పైనమంచు కురియుచున్నను సహించి నీ గడపనానుకొని నిలిచియున్నాము. పైన మంచు కురియుచున్నది క్రింద పాలధారలు బురద చేయుచున్నవి. మేమంతా మనస్సులో మాధవునే నింపుకొని వున్నాము. పైన మంచు కురియటమనే శ్రీసూక్తి ధారల ప్రవాహం సాగిపోతూంది. కాళ్ళ క్రింద పాలధారలనే ఆచార్య ఉపదేశ ప్రవాహం సాగిపోతోంది. మనస్సులలో నిరంతర మాధవ సంశ్లేష భక్తి ధారల విచ్చిన్నంగా పొంగిపొరలుతున్నా ఈ ముప్పేట ధారలతో తడిసి, తడిసి కూడా నిన్ను మా గోష్ఠిలో చేర్చుకొనుటకై నీవాకిట గుమ్మాన్ని పట్టుకొని నిలబడి వున్నామమ్మా! ఆనాడు సీతమ్మను అపహరించాడన్న క్రోధముతో పరమాత్ముడైన శ్రీరాముడు ఆ స్వర్ణలంకాధిపతియైన పది తలల రావణుని మట్టుబెట్టిన వాని గుణగణాలను స్తుతిస్తున్నాము. కీర్తిస్తున్నాము. పాడుతున్నాము. మేమింత చేయుచున్ననూ నీవు నోరైన మెదుపుట లేదేమి తల్లీ! ఇది యేమి మొద్దు నిద్దరమ్మా! నీ గొప్పతనాన్ని మేమెరిగితిమిలేవమ్మా. నీ మొద్దు నిద్దుర విషయమంతా ఊరూ వాడ తెలిసిపోయిందిలే! ఇక నీ మొద్దునిద్దర చాలించి మేలుకో! (నీ ధ్యాన స్థితి నుంచి మేలుకో) మా గోష్ఠిలో చేరి వ్రతాన్ని సాంగోపాంగంగా పూర్తిచేయటానికి సహాయపడు అంటూ ఏడవ గోపికను లేపుచున్నారు.



అవతారిక లక్ష్మణస్వామివలె శ్రీకృష్ణుని యెడబాయకుండా నిరంతరం కృష్ణానుభవాన్నే కోరుకొనే తపనలో తమ స్వధర్మాన్ని కూడా త్రోసిపుచ్చే ఒక గోపుని చెల్లిలిని మేల్కొలుపుతున్నారు. గోపాలురు, గోపికలు కృష్ణ సేవలో అంతరాయం కల్గనంతవరకే తమ స్వధర్మాలను ఆచరించేవారు. ఆ కృష్ణ సేవకు యీ స్వధర్మాలు అంతరాయం కలిగించినట్లయితే వానిని వెంటనే పరిత్యజించి కృష్ణసేవకే అంకితమయ్యే ధన్యజీవులీ గోకులంవారు. ఈ గోపిక కూడా ఇట్టి భావ సంపద కలిగినదే. శ్రీకృష్ణ మంత్రాన్ని అజపాజపంగా చేయటమే యీ జన్మ సార్థక మంత్రం' కాబట్టి తైలధారవలెను, నదీ ప్రవాహంగాను మంత్రం మననం సాగిపోవాలని ఆండాళ్ తల్లి (యీ మాలికలో) వివరిస్తోంది.

# వీర బాల దివస్, ఘనంగా నిర్వహించారు



నార్పల **/డిసెంబర్ 26(జనం రిపోర్టర్):** మండల కేంద్రంలోని సుల్తాన్ పేట :1 అంగన్వాడి కేంద్రంలో సిడిపిఓ భారతి , ఆధ్వర్యంలో వీర బాల దివస్ ఘనంగా నిర్వహించారు.... సిక్కుల గురువు గురు గోవింద సింగ్.. కుమారులైన ఫతేసింగ్ జోరావర్ సింగ్ ధైర్య సాహసాలను. త్యాగాలను.. స్మరించుకుంటూ.. వీర బాల దివాస్ కార్యక్రమం జరపడం అయినది... దేశం కోసం. ధర్మం కోసం.. అతి చిన్న వయసులోనే తమ ప్రాణాలను తృణపాయంగా సమర్పించిన అమరులైన వీరపుత్రుల చరిత్రను పిల్లలకు తల్లులకు తెలియజేసి అందరూ తమ పిల్లలను ధైర్య సాహసాలు దేశభక్తి.. మరియు ధర్మం కోసం నిలబడే వారి లాగా పెంచాలని.. సిడిపిఓ భారతి తెలియజేశారు....! అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ భారతి, సూపర్వైజర్ సునాలిని, అంగన్వాడీ కార్యకర్తలు పిల్లలు కిషోరబాలికలు తల్లులు పాల్గొనడం జరిగినది

# కక్ష సాధింపే కూటమి పాలన: వైసీపీ నేత అంబటి.




పొన్నూరు డిసెంబర్ 26. జనం రిపోర్టర్: వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులపై కక్ష తీర్చుకోవటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పొన్నూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ ఆరోపించారు. పొన్నూరు వైఎస్ఆర్ సీపీ పార్టీ కార్యాలయంలో మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఆయన బదులిచ్చారు. అడ్డగోలు కేసులు పెట్టి జైలు పాలు చేయటం కూటమి ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరు నెలల పాలనలో కూటమి ప్రభుత్వం సాధించినది ఒక్క సంక్షేమ పథకం లేదని కక్ష సాధింపే లక్ష్యంగా పనిచేస్తుందని ఈ సందర్భంగా పలు విషయాలను వివరించారు. వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా ప్రతినిధులపై తప్పుడు కేసులు బనాయించి వేధించటం సమంజసం కాదని ప్రభుత్వం పారదర్శకంగా పనిచేయాలని హితవు పలికారు. కూటమి శ్రేణులు ముందున్న రోజుల్లో మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. సూపర్ సిక్స్ హామీలు పక్కదోవ పట్టించి వైయస్సార్సీపి శ్రేణులపై దాడులు చేసి కేసులు బనాయించటం పిరికిపంద చర్య అని ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో మహిళలపై దాడులు చేస్తున్న ఇసుక దందాలు పాల్పడుతున్న పచ్చ మీడియాకు కనబడకపోవడం పై కళ్ళు లేని కబోది అని అభివర్ణించారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు, కక్ష సాధింపు చర్యల పాలనపై ప్రజాక్షేత్రంలో పోరాడేందుకు వైఎస్ఆర్సిపి శ్రేణులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజాగ్రహానికి కూటమి ప్రభుత్వం పతనమవ్వటం ఖాయమని హెచ్చరించారు. కార్యక్రమంలో పొన్నూరు ఎంపీపీ భవనం పద్మలీల, ఏఎంసీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ బొనిగల వేణు ప్రసాద్, మైనారిటీ నాయకుడు షేక్ నాజర్ తో పాటు మాజీ కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# విఎం రంగా వర్ధంతి సందర్భంగా పళ్ళు పంపిణీ







పొన్నూరు డిసెంబర్ 26. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గ రాధా రంగా మిత్రమండలి అధ్యక్షుడు ,జనసేన నాయకుడు యన్నం నాయుడు ఆధ్వర్యంలో గురువారం స్వర్గీయ వంగవీటి మోహన రంగా36 వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని తెలగపాలెం రామ మందిరం వద్ద వి ఎం రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాధా రంగా మిత్రమండలి అధ్యక్షుడు అన్నం నాయుడు మాట్లాడుతూ పేద ప్రజల ఆశాజ్యోతి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న బెజవాడ టైగర్ వి ఎం రంగా మహోన్నత వ్యక్తిని స్మరించుకుంటూ ఆయన వర్ధంతికి పేదలకు పండ్లు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రాధా రంగా మిత్రమండలి సభ్యులు, జనసేన పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# దళిత ఓట్లకా అంబేద్కర్‌పై రణం!

## (విశ్లేషణ)

పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో రాజ్యసభలో అంబేద్కర్‌పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు విపక్షాలు, అధికార పక్షం మధ్య పెద్ద రాద్ధాంతంగా మారాయి. ఇది రానురాను దేశవ్యాప్తంగా ఆందోళన జ్వాలలను రేపుతోంది. ఈ పరిస్థితుల్లో ఆగ్రహ జ్వాలలను ఆర్పడానికి వీలైనంత త్వరలో అమిత్ షా బహిరంగ క్షమాపణ చెప్పాలన్న డిమాండ్ తెరమీదకు వస్తోంది. కానీ అది జరుగుతుందా? అన్నది ప్రశ్నార్థకమే. అసలు దీనివెనుక మర్మం ఏమిటంటే రాజ్యాంగంలోని ఉన్నత విలువల సూత్రాల ప్రభావం, వాటి రక్షణ కోసం పోరాటం చేయడం కన్నా అంబేద్కర్‌ను కేంద్రంగా చేసుకుని దళితుల ఓటర్లను ఆకర్షించడానికే రాజకీయ పార్టీల ఆరాటమని కొన్ని విమర్శలు వస్తున్నాయి. హెూం మంత్రి నోరుజారడాన్ని ఒక అవకాశంగా ప్రధాన విపక్షం తీసుకుంది. మొత్తం 98.6 కోట్ల మంది ఓటర్లలో 17 శాతం మంది వరకు ఉన్న అంబేద్కర్ అనుయాయులకు రాజ్యాంగం పరంగా హక్కులు కల్పించిన అంబేద్కర్ వారందరికీ నిజంగా దేవుడే. ఈ వాస్తవాన్ని ఎవరూ కాదనలేరు. వాస్తవం చెప్పాలంటే భారతీయ సమాజంపై డాక్టర్ అంబేద్కర్ తాలూకు రాజకీయ, సామాజిక ప్రభావం సామాజిక న్యాయపోరాటంగా వ్యాపించి, భారతీయ కులవ్యవస్థలో అవమానాలకు, అసమానతలకు బలవుతున్న అణగారిన, వెనుకబడిన వర్గాలకు సాధికారత కల్పించింది. రాజ్యాంగపరమైన హక్కుల బలాన్ని వారికి అందించింది. పాశ్చాత్య దేశాల్లో బానిసత్వం రీతిలో భారత దేశంలోని కులవ్యవస్థ పాతుకుపోయి అణగారిన వర్గాలను చాలా దీనహీన స్థితికి గురిచేసింది. అంతవరకు బ్రిటిష్ వలసవాద విధానమే తప్ప మనకంటూ స్వతంత్ర రాజ్యాంగం లేని పరిస్థితుల్లో రాజ్యాంగ రచన నిర్మాణానికి అహెూరాత్రులు అంబేద్కర్ జీవితాన్ని అంకితం చేశారు. రాజ్యాంగ రూపశిల్పిగా చరిత్ర సృష్టించారు. అయినా గాంధీ, నెహ్రూ సిద్ధాంతాలు నచ్చక విభేదించేవారు. ప్రాచీన కులవ్యవస్థకు వ్యతిరేకంగా తాను సాగించిన పోరాటానికి గాంధీ, నెహ్రూ కాలంలోనే అంబేద్కర్ తగిన గౌరవాన్ని పొందలేకపోయారు. నెహ్రూ నేతృత్వంలోని కాంగ్రెస్ కానీ, ఆర్ఎస్ఎస్ మూలాలున్న అప్పటి వేరే పార్టీ కానీ అత్యున్నత సూత్రాలు, ఆదర్శాల కోసం అంబేద్కర్ సాగించే పోరాటానికి పూర్తి మద్దతు ఇవ్వలేదు. అందువల్ల ఆయన కాంగ్రెస్ పాలనలో న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేయవలసి వచ్చింది. కానీ ఇప్పుడు ఒకపక్క కాంగ్రెస్, మరోవంక ఆర్ఎస్ఎస్ భావజాల బిజెపి తామే అంబేద్కర్ వారసత్వాన్ని పరిరక్షిస్తున్నామని ప్రచారం చేసుకుంటున్నాయి. అంబేద్కర్‌కు నిజమైన వారసులమని పదేపదే చెప్పుకొంటున్నాయి. దేశంలోని మొత్తం ఓటర్లలో దళితులు, వెనుకబడిన వర్గాలు ఐదోవంతు వరకు ఉన్నప్పటికీ, ఎన్నికల సమయంలో దేశంలోని వివిధ ప్రాంతాల్లో వేర్వేరుగా ఓట్లు వేస్తుండటం కనిపిస్తోంది. అయితే ఇప్పుడు అంబేద్కర్ అంశాన్ని విపక్షాలు కీలకంగా తీసుకున్నాయి. అమిత్ షా పదవికి రాజీనామా చేసేవరకు పోరాటం విడిచిపెట్టబోమని గట్టిగా చెబుతున్నాయి. ఏకపక్షంగా అధికారపార్టీ గుత్తాధిపత్యం వహిస్తున్న పార్లమెంట్‌లో ఈమేరకు చర్చకు ప్రాధాన్యం కల్పించడం లేదు. పైగా ప్రధాని మోడీ అమిత్ షాకు వెన్నుదన్నుగా ఉంటున్నారు. అమిత్ షా తప్పేమీ మాట్లాడలేదని వాదిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో పార్లమెంట్ బయట ఆందోళనలు సాగించడానికి విపక్షాలు సిద్ధమవుతున్నాయి. వామపక్ష పార్టీలు కూడా ఏకతాటిపై నిలిచి దీనిపై దేశవ్యాప్తంగా ఉద్యమంలా ఆందోళన సాగించడానికి నిర్ణయించుకున్నాయి. ఇదంతా చూస్తుంటే అంబేద్కర్ సేవలకు రానురానూ వాడవాడలా అణగారిన వర్గాల నుంచి మన్నన ఎంతో లభిస్తోంది. అంబేద్కర్‌ను అమిత్ షా వ్యాఖ్యలు అవమానపరిచాయన్న ఆగ్రహం వ్యక్తం అవుతోంది. అయితే దళితుల మేలు కోసం జీవితాంతం పోరాడిన అంబేద్కర్ సూత్రాలకు, ఆదర్శాలకు సంపూర్ణ గౌరవాన్ని ప్రకటించని ప్రధాన జాతీయ పార్టీలు రెండూ ఇప్పుడు రాజకీయంగా అంబేద్కర్ గురించి, దళితుల గురించి ముఖాముఖిగా పోరాటానికి సిద్ధపడటం హాస్యాస్పదం. రాజ్యాంగంపై చర్చలో ఈ రెండు పార్టీలు డాక్టర్ అంబేద్కర్ చరిత్రలోకి వెళ్తే వీటి పాత్ర పేలవంగా కనిపిస్తుంది. ఇదిలా ఉండగా 2019 నాటి ఎన్నికలతో పోలిస్తే కొన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు దళితుల నుంచి భారీగా ఓట్లు పడ్డాయి. ఈ మేరకు దళితులను తాము మొదటి నుంచీ కలుపుకొని వస్తున్న రికార్డును మరీ ప్రదర్శించాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. ఇక బిజెపి విషయానికి వస్తే హిందుత్వ సిద్ధాంతానికి మద్దతు ఇవ్వడమే కాక, 52 శాతం వరకు ఉన్న ఒబిసిల దిశగా కులవ్యవస్థను తమ ధోరణిలో ప్రోత్సహిస్తున్నప్పటికీ, మోడీ హయాంలో పేదలకు అనుకూలమైన విధానాలే అమలవుతున్నాయని బిజెపి ప్రచారం చేస్తోంది. ఈ విధంగా రెండు ప్రధాన పార్టీలు ఒకరిపై మరొకరు ఎత్తుగడలతో వాదనలు సాగించడం వల్ల ఒరిగిందేమీ ఉండదు. దేశ జనాభాలో నాలుగోవంతు ఉన్న దళితులు, ఆదివాసీల జీవన స్థితిగతులు ఏ విధంగా ఉన్నాయి? వారికి రాజ్యాంగపరంగా కల్పించిన హక్కులు సరిగ్గా అమలవుతున్నాయా లేదా? లేక మరేమైనా చేయాలా? అన్నది చర్చించాలి. అలాగే దళితులు, ఆదివాసీలే కాకుండా మొత్తం 142 కోట్ల మంది జనాభా జీవన ప్రమాణాల మెరుగుకు రాజ్యాంగ ప్రమాణాల ప్రకారం ఏం చేస్తే బాగుంటుందన్న చర్చ సమగ్రంగా రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా జరగాలి. అప్పుడే 75 ఏళ్ల రాజ్యాంగంపై సమగ్రంగా సమీక్షించారన్న సంతృప్తి అన్ని వర్గాలకు కలుగుతుంది. ఆ ప్రకారం కార్యాచరణ ప్రణాళికలకు సమాయత్తం కావడం పాలక వర్గాల తక్షణ కర్తవ్యం.

## తెలుగు రాష్ట్రాల్లో రానున్న 3 రోజులు విస్తార వానలు



అమరావతి : ఓ వైపు చలి - మరోవైపు వర్షాలతో తెలుగు రాష్ట్రాలు వణికిపోతున్నాయి. బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. 24 గంటల్లో అల్పపీడనం బలహీనపడే అవకాశం ఉంది. ఈ అల్పపీడన ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో రానున్న మూడు రోజులు విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో దక్షిణ కోస్తాలో భారీ వర్షాలు కురుస్తాయని, మత్స్యకారులు వేటకు వెళ్లద్దని ఐఎండీ హెచ్చరించింది. రెండు రోజులుగా ఎడతెరపిలేని వర్షాలున్నాయని ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. సముద్రవేటకు వెళ్లద్దని సూచించారు. శ్రీకాకుళం, విజయనగరం, మన్యంతో పాటు.. నెల్లూరు జిల్లాలకు వాతావరణ శాఖ భారీ వర్షాల సూచన చేసింది. 24 గంటల్లో కోస్తాలో తేలిక నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. ప్రధాన ఓడ రేవుల్లో మూడో నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. అల్పపీడన ప్రభావంతో ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా వర్షం కురుస్తోంది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కోతకు వచ్చిన వరి పంట నీటిపాలవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గుంటూరు, పల్నాడు జిల్లాలో పత్తి పంటకు భారీ నష్టం వాటిల్లింది. ప్రభుత్వమే ఆదుకోవాలంటూ %౯% రైతులు మొరపెట్టుకుంటున్నారు. మరోవైపు తెలంగాణపై అల్పపీడన ప్రభావం పడింది. ఈ అల్పపీడనం కారణంగా తెలంగాణలోనూ తేలికపాటి జల్లులు కురుస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఆకాశమంతా మేఘాలు ముసురుకోవడంతో పగలంతా చల్లబడింది. కొన్నిచోట్ల ముసురుపడగా.. చాలాచోట్ల చిరుజల్లులు కురిశాయి. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా అకాల వర్షం కురిసింది. కొనుగోలు కేంద్రాల దగ్గరకు తెచ్చిన రైతుల ధాన్యం తడిసి ముద్దవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. కోనుగోలు కేంద్రాల దగ్గర ధాన్యం కోనుగోళ్లు స్పీడ్ అప్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అటు హైదరబాద్‌లో అల్పపీడన ప్రభావంతో పలు ప్రాంతాల్లో చిరుజల్లులు కురిశాయి. ఓవైపు చలి.. మరోవైపు చిరుజల్లులతో నగర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అల్ప పీడన ప్రభావంతో రానున్న మూడు రోజుల పాటు తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలతో పాటు రాబోయే ఐదు రోజులు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.ద

## అఫ్ఘానిస్తాన్ పై పాకిస్థాన్ వైమానిక దాడులు

- 46కు చేరిన మృతులు



అఫ్ఘానిస్తాన్ : అఫ్ఘానిస్థాన్‌పై పాకిస్థాన్ చేసిన వైమానిక దాడుల్లో మృతుల సంఖ్య 46కు చేరినట్లు తాలిబన్ ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో మహిళలు, చిన్నారులు కూడా ఉన్నారని తెలిపింది. ఈ దాడులకు ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించింది. తూర్పు పక్తికా ప్రావిన్స్‌లోని బార్మల్ జిల్లాలో నాలుగు గ్రామాలే లక్ష్యంగా వైమానిక దాడులు జరిగాయి. ఇందులో 46 మంది చనిపోగా మరో ఆరుగురు చిన్నారుల పరిస్థితి విషమంగా ఉందని తాలిబన్ అధికార ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ పేర్కొన్నారు. ఈ దాడులను అనాగరిక చర్యగా తాలిబన్ రక్షణశాఖ పేర్కొంది. వీటికి పాల్పడిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించింది. ఈ దాడుల్లో వజీరిస్థానీ శరణార్థులే ఎక్కువగా మరణించినట్లు సమాచారం. అఫ్గాన్‌ను తాలిబన్‌లు ఆక్రమించుకున్న తర్వాత సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల తమ దేశంలో జరిగిన పలు ఉగ్రదాడులకు తాలిబన్లే కారణమని పాకిస్థాన్ ఆరోపిస్తుంది. ఈ ఆరోపణలను తాలిబన్ వర్గాలు ఖండిస్తున్నాయి. మార్చి నెలలోనూ అఫ్గాన్‌పై వైమానిక దాడులు చేసిన పాక్.. తాజాగా మరోసారి ఈ దాడులకు పాల్పడింది. అయితే, వీటిపై పాక్ నుంచి మాత్రం ఎలాంటి ప్రకటన రాలేదు.

## 1న నామినేటెడ్ పోస్టుల జాబితా

తుది దశకు చేరిన కసరత్తు

అమరావతి : రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పోస్టుల జాబితాను నూతన సంవత్సరం సందర్భంగా జనవరి 1న విడుదల చేసేందుకు సిద్ధమైనట్లు సమాచారం. ప్రభుత్వం ఇప్పటికి రెండు జాబితాలు ప్రకటించగా, తాజాగా ప్రకటించనున్న మూడో జాబితా జంబోజెట్ తరహాలో అత్యధిక ఛైర్మన్ పోస్టులను భర్తీ చేసే విధంగా ఉంటుందని చెబుతున్నారు. ఇప్పటికి భర్తీ చేయని కుల సంఘాల ఛైర్మన్లు, దేవాలయాల పాలకమండళ్ల ఛైర్మన్లు, సభ్యుల నియామకాలకు కూడా జాబితాలో స్థానం కల్పించనున్నట్లు తెలిసింది. నియోజకవర్గాల స్థాయిలో మార్కెట్ కమిటీలకు ఈ నెలాఖరులోగా జాబితాను ఫైనల్ చేసే అవకాశముంది. ఒక వేళ అనుకోని కారణాలతో ఆలస్యమైతే ముక్కోటి సందర్భంగా జనవరి 9న జాబితా ప్రకటించే అవకాశమున్నట్లు తెలిసింది. ఈ సారి జాబితాలో మార్కెట్ కమిటీలు, సహకార సంస్థలు, రాష్ట్ర సహకార బ్యాంకు పాలక మండళ్లు, మత్స్యకార సొసైటీలు, ఆప్కాబ్ ఛైర్మన్ లాంటి పదవులు కూడా ఉంటాయని సమాచారం. జిల్లాస్థాయి, నియోజకవర్గ స్థాయి పదవులను ఆయా ఎమ్మెల్యేలు, జిల్లా మంత్రులు సిఫారసు చేసిన వారికి కట్టబెట్టే యోచనలో కూటమి పార్టీ అగ్రనేతలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. నియోజకవర్గ పోస్టుల్లో 34 శాతం బిసిలకు కట్టబెట్టనున్నట్లు తెలిసింది.

## ప్రయివేటు రైలు ఆలస్యానికి పరిహారం బంద్



ఆర్టీఐ సమాధానంతో వెల్లడి

న్యూఢిల్లీ : ప్రయివేటు రైళ్లు ఆలస్యమైనందుకు ప్రయాణికులకు పరిహారం అందించే పథకాన్ని భారత రైల్వే నిలిపివేసింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే దీనిని ఆపేసింది. సమాచార హక్కు చట్టం(ఆర్టీఐ) కింద వార్తా సంస్థ పీటీఐ దాఖలు చేసిన దరఖాస్తుకు స్పందనగా భారత రైల్వేకు చెందిన ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్(ఐఆర్‌సీటీసీ) నుంచి ఈ సమాచారం అందింది. ఐఆర్‌సీటీసీ ప్రకారం.. ఈ పథకం కింద 2019 అక్టోబర్ 4 నుంచి 2024 వరకు ప్రయాణికులకు రూ.26 లక్షల పరిహారం అందింది. 2023-24లోనే ప్రయాణికులకు రూ.15.65 లక్షల పరిహారం అందించింది. ప్రయివేటు రైళ్ల ఆలస్యం విషయంలో పరిహారాన్ని అందించే పథకం 2024, ఫిబ్రవరి 15 నుంచి నిలిపివేయబడిందని ఐఆర్‌సీటీసీ వివరించింది. అయితే, ఇది నిలిపివేయటానికి గల కారణాన్ని వెల్లడించటానికి నిరాకరించింది. ఇది గోప్యమని పేర్కొనటం గమనార్హం. ఐఆర్‌సీటీసీ రెండు తేజస్ రైళ్లను నడుపుతున్నది. ఒకటి.. న్యూఢిల్లీ నుంచి లక్నో వరకు, ఇంకొకటి.. అహ్మదాబాద్ నుంచి ముంబయికి నడుస్తున్నాయి.

# భాగ్య నగర కీర్తి 'కెరటం'.. ఇంకాయిస్

### క్షణాల్లో మహాసముద్రవిపత్తులను పసిగడుతున్న 'ఇంకాయిస్'

### 28 దేశాలకుసునామీ హెచ్చరికలుమన రాష్ట్రం నుంచే..

### హిందూ మహా సముద్రసునామీకి నేటితో 20 ఏళ్లు

### 'ఇంకాయిస్'లోసునామీ మృతులకు నివాళి



హిందూ మహాసముద్రంతో అనుబంధం ఉన్న 28 దేశాలకు సునామీ హెచ్చరికలు మన భాగ్యనగరం నుంచే వెళ్తుంటాయి. సముద్రాల్లో ఏర్పడే భూప్రకంపనల నుంచి సునామీ రాక, సముద్రపు అలల ఎత్తు, వేగం, వాటి తీవ్రత ఏమేర ఉంటుందో క్షణాల్లో భారత్‌తోపాటు ఆయా దేశాలకు చేరవేసే విజ్ఞాన వాహిని భాగ్యనగర సొంతం. నగర కీర్తి కెరటంగా 'ఇంకాయిస్' (భారత జాతీయ మహాసముద్ర సమాచార సేవా కేంద్రం) పరిఢవిల్లుతోంది.

సనత్‌నగర్ (హైదరాబాద్): ప్రపంచంలో మూడు దేశాల్లో సునామీ హెచ్చరిక కేంద్రాలు ఉంటే అందులో హైదరాబాద్‌లోని ఇంకాయిస్ ఒకటి. మిగతా రెండు ఇండోనేసియా,ఆస్ట్రేలియాలో ఉన్నాయి. 2004 హిందూమహాసముద్ర సునామీ 20వ వార్షికోత్సవాన్ని గురువారం ప్రగతినగర్‌లోని ఓషన్ వ్యాలీలో గల ఇంకాయిస్‌లోజరపనున్నారు. దీనికి కేంద్ర భూవిజ్ఞాన శాస్త్ర మంత్రిత్వ శాఖ సహాయమంత్రి డాక్టర్ జితేంద్రసింగ్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. నాటి సునామీలో ప్రాణాలు విడిచిన వారికి నివాళులు అర్పించనున్నారు.

### తొలుత మత్స్యకారుల సేవల కోసం..

1999లో మత్స్యకారులకు సేవలు అందించేందుకు పొటెన్షియల్ ఫిషింగ్ జోన్ (పీఎఫ్‌జెడ్)గా ఇంకాయిస్ ఆవిర్భవించింది. సముద్రంలో చేపలు ఎక్కువగా లభ్యమయ్యే ప్రాంతాలను గుర్తించి సమాచారాన్ని వారికి చేరవేసే కేంద్రంగానే ఉండేది. ఆ తరువాత కొద్దికాలానికి సముద్రంలో వాయు దిశ, అలల వేగం, వాటి ఎత్తు, ఉష్ణోగ్రత వివరాలను అందిస్తూ ఓషియన్ స్టేట్ ఫోర్‌కాస్ట్ సేవలకు అంకురార్పణ చేసింది. 2004కు ముందు వరకు సునామీ అంటే భారత్‌కు పరిచయం లేని పదం. 2004లో వచ్చిన సునామీతో 2,40,000 మందికి పైగా చనిపోయిన విషయం తెలిసిందే. 14 దేశాలపై సునామీ ప్రభావం పడింది. ఆ సమయంలోనే సునామీ అంటే ఏంటో అందరికీ తెలిసింది. అప్పటివరకు సునామీ వస్తుందన్న ముందస్తు సమాచారం ఇచ్చే కేంద్రం ప్రపంచదేశాల్లో ఎక్కడా లేదు. దీంతో భారత ప్రభుత్వం కూడా తేరుకుని సునామీ హెచ్చరిక కేంద్రం ఏర్పాటుచేయాలని నిర్ణయించింది. ఆ మేరకు అప్పటికే ఇంకాయిస్ ద్వారా మహాసముద్ర సమాచార సేవలు అందుతుండటంతో దీనికి అనుబంధంగానే సునామీ హెచ్చరిక కేంద్రం నెలకొల్పింది. 2005లో ప్రక్రియ ప్రారంభించి 2007లో పూర్తిస్థాయిలో హిందూ మహాసముద్ర సునామీ ముందస్తు హెచ్చరిక కేంద్రంగా అవతరించింది.

### సునామీలు ఎలా ఏర్పడతాయంటే..?

సముద్రంలో భూకంపాలు, అగ్ని పర్వతాలు బద్దలవ్వడం, కొండచరియలు విరిగిపడటం వంటి కారణాలతో సునామీలు ఉత్పన్నమవుతాయి. అయితే ఎక్కువ శాతం భూకంపాల ద్వారానే సునామీలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. భూకంప తీవ్రత 6.5 కంటే ఎక్కువ ఉంటే సునామీ వచ్చే ప్రమాదం ఉంది. సునామీ సమయంలో సముద్రం మధ్య భాగంలో వాయువేగం గంటకు 800 కి.మీ., కెరటాల ఎత్తు ఒక మీటరు కంటే తక్కువగా ఉంటాయి. అదే తీరప్రాంతాన్ని తాకే సమయంలో వాయువేగం గంటకు 30 కి.మీ.కు పడిపోయి అలల ఎత్తు మాత్రం 30 మీటర్లకు పెరిగిపోతుంది. అందుకే సునామీ వచ్చే ప్రాంతంలో ఎత్తైన ప్రదేశంలో ఉండాలని నిపుణులు హెచ్చరిస్తారు. తీరాన్ని తాకుతున్న కొద్దీ అలల ఎత్తు పెరుగుతుంది. సునామీ రాకను సామాన్య ప్రజలు కూడా గుర్తించవచ్చు. ఆ సమయంలో సముద్రం వెనుకకు వెళ్లిపోతుంది. అలల శబ్ద తరంగాల్లో మార్పు గమనించవచ్చు.

### ఇంకాయిస్ ఎలా గుర్తిస్తుందంటే..

సునామీకి ముందు మొదట సముద్రంలో భూమి కంపిస్తుంది. అలా భూప్రకంపనలు జరిగిన 5-6 నిమిషాలకు ఇంకాయిస్‌కు సమాచారం అందుతుంది. సముద్ర భూభాగంలో అమర్చిన సిస్మో మీటర్ల ఆధారంగా శాటిలైట్ ద్వారా భూప్రకంపనలు జరిగిన సమాచారం ఇంకాయిస్‌కు చేరుతుంది. ఆ తరువాత భూకంపం ప్రభావంతో సునామీ వచ్చే అవకాశం ఉందా? లేదా? అనే దానిపై దృష్టిసారిస్తారు. సముద్ర జలాలకు కొద్ది కిలోమీటర్ల దూరంలో ఏర్పాటుచేసిన 'సునామీ బోయ్ నెట్‌వర్క్' పరికరాల ఆధారంగా కెరటాల ఎత్తు, వాయు దిశను పరిశీలించి సునామీని గుర్తిస్తారు. సాధారణ రోజుల్లో బోయ్ నెట్‌వర్క్ పరికరాలు శాటిలైట్ ద్వారా 15 నిమిషాలకో మారు అలలు, సముద్ర స్థితిగతులకు సంబంధించిన సమాచారం ఇంకాయిస్‌కు చేరవేస్తుంది. అదే సునామీ వస్తుందంటే నిమిషానికోమారు సందేశం పంపుతుంది. దాని ఆధారంగా సునామీని పసిగడతారు. ఒక్కో బోయ్ నెట్‌వర్క్ పరికరం రూ.6 కోట్ల వరకు ఉంటుంది.

### నిమిషాల్లో సమాచారం...

ఇంకాయిస్ సేకరించిన సమాచారాన్ని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉండే విపత్తు నిర్వహణ కేంద్రాలకు, భూవిజ్ఞాన మంత్రిత్వ శాఖకు వెబ్‌సైట్, మెయిల్, ఎస్ఎంఎస్‌ల ద్వారా కేవలం పది నిమిషాల లోపే చేరవేస్తుంది. మూడుస్థాయిల్లో ఇంకాయిస్ సమాచారం అందిస్తోంది. వార్నింగ్, అలర్ట్, వాచ్ స్థాయిల్లో సందేశం పంపుతుంది. వార్నింగ్ అని సందేశం పంపారంటే తీవ్రత అధికంగా ఉన్నట్లు అర్థం. సాధారణంగా భూ ప్రకంపనలు జరిగిన తరువాత సునామీ తీరాన్ని చేరుకోవడానికి రెండు గంటలు పడుతుంది. ఆ లోపు సునామీ ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించే అవకాశం ఉంటుంది. ఒక్క అండమాన్ దగ్గర సునామీ ఏర్పడితే మాత్రం 20 నిమిషాల వ్యవధిలోనే తీరాన్ని దాటే అవకాశం ఉంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. యునెస్కో ఆదేశాల మేరకు 2011 నుంచి సునామీకి సంబంధించిన సమాచారాన్ని హిందూ మహాసముద్రానికి అనుబంధంగా ఉన్న 28 దేశాలకు ఇంకాయిస్ చేరవేస్తుంది. ఆయా దేశాల ప్రభుత్వాలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తుంది.

# రాష్ట్రంలో పెరిగిన పులులు



తెలంగాణలో పెద్ద పులుల గాండ్రింపులు పెరుగుతున్నాయి. రాష్ట్రంలోని రెండు పులుల అభయారణ్యాలైన అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ (ఏటీఆర్), కవ్వాల్ టైగర్ రిజర్వ్ (కేటీఆర్)లలోనే కాకుండా కొత్త ప్రదేశాల్లోనూ పులులు కనిపిస్తున్నాయి. కొన్నిచోట్ల 30, 40 ఏళ్ల తర్వాత వాటి కదలికలు రికార్డవుతున్నాయి. టైగర్ రిజర్వ్‌లలో పులుల సంఖ్య పెరుగుదలకు అనుకూల పరిస్థితులు ఉండటంతోపాటు పొరుగునే ఉన్న మహారాష్ట్రలోని తిప్పేశ్వర్, తడోబా, ఛత్తీస్‌గఢ్‌లోని ఇంద్రావతి అభయారణ్యాల్లోంచి రాష్ట్రంలోకి పులుల వలసలు క్రమంగా పెరుగుతున్నాయి. ఎందుకంటే.. తెలంగాణలో మెరుగైన అటవీ విస్తరణ, వేటకు తగిన సంఖ్యలో జంతువులు, నీటివనరులు, గడ్డి భూములు ఉన్నాయి. దీంతో పులులు ఇక్కడకు తరలి వస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాలకుగాను 13కుపైగా జిల్లాల్లో పులుల కదలికలను అధికారులు ఇటీవల గుర్తించారు.

100 పులుల ఆవాసానికి అనుకూలం...

ఒక పులి స్వేచ్ఛగా తిరుగుతూ తన జీవనాన్ని సాగించేందుకు 50 చ.కి.మీ. అడవి అవసరమవుతుంది. దీన్నిబట్టి తెలంగాణలోని అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వ్‌లతో కలుపుకుంటే దాదాపు 5 వేల చ.కి.మీ. అటవీ ప్రాంతం అందుబాటులో ఉంది. ఇది సుమారు 100 పులులు జీవించేందుకు, స్థిరనివాసం ఏర్పరచుకోవడానికి అవకాశం ఉందని పర్యావరణ నిపుణులు చెబుతున్నారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో ప్రస్తుతం రాష్ట్రంలోనే అత్యధికంగా 33 పులులు ఉన్నట్లు తాజా నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఇక కవ్వాల్‌లో కోర్ ఏరియాలో కొంతకాలంగా ఒక్క పులి కూడా స్థిరనివాసం ఏర్పరచుకోలేదు. అయితే మహారాష్ట్ర-తెలంగాణ (ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా) టైగర్ కారిడార్, సరిహద్దు ప్రాంతాల్లో ఐదారు పెద్ద పులులు సంచరిస్తున్నట్లు తాజా ఉదంతాలు స్పష్టం చేస్తున్నాయి. ఇటీవల కాలంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే మనుషులపై పులుల దాడులు, ఒకరి మృతి, మరొకరు తీవ్రంగా గాయపడటం, పలుచోట్ల పశువుల సంహారం వంటివి చోటుచేసుకుంటున్న విషయం తెలిసిందే. దాదాపు 10-15 ఏళ్ల కిందట 'టైగర్ టెరిటరీ'గా ఉన్న అడవులు కొన్నిచోట్ల ఆక్రమణలతో పొలాలు, పత్తి చేన్లుగా మారిపోయాయి. మళ్లీ పులులు అక్కడకు చేరుకొనేటప్పటికి పత్తిచేన్లు మూడున్నర, నాలుగు అడుగుల మేర ఏపుగా పెరగడం, కిందకు వంగి పత్తి ఏరే కూలీలను వెనక నుంచి చూసి పులులు ఎరగా పొరబడి దాడులకు పాల్పడుతున్నాయని ఓ అటవీ ఉన్నతాధికారి తెలిపారు. మహారాష్ట్రలో సంతానానికి జన్మనిచ్చాక పెద్ద పులులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్న క్రమంలో సరైన ఆవాసం దొరకకపోవడంతోపాటు ఆహారాన్వేషణలో దాడులు జరుగుతున్నాయని చెప్పారు. పులులు ఒకే మార్గంలో కాకుండా 3, 4 దిశల నుంచి వస్తుండటం వల్ల వాటి కదలికలను అంచనా వేయడం కష్టంగా మారుతోందన్నారు.

కొత్త ప్రాంతాల్లో ఆనవాళ్లు...

కొన్నేళ్లుగా పెద్ద పులులు కనిపించని భూపాలపల్లి, ఏటూరునాగారం, కిన్నెరసాని, పాకాల, మంచిర్యాల, ఇచ్చోడ, బోథ్, పెద్దపల్లి వంటి చోట్ల ఇటీవల కాలంలో పులుల కదలికలు నమోదయ్యాయి. రాష్ట్ర పర్యావరణానికి సంబంధించి దీన్ని ముఖ్యమైన పరిణామంగా పర్యావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. దేశవ్యాప్తంగా మొత్తం 54 పులుల అభయారణ్యాలు ఉండగా వాటిలో 2 వేల చ.కి.మీ. పైబడి అటవీ వైశాల్యమున్న కొన్నింటిలో ఏపీలోని నాగార్జునసాగర్-శ్రీశైలం టైగర్ రిజర్వ్ (ఎన్ఎస్‌టీఆర్) 3,728 చ.కి.మీ.లలో., తెలంగాణలోని అమ్రాబాద్ 2,611 చ.కి.మీ.లలో, కవ్వాల్ టైగర్ రిజర్వ్ 2,016 చ.కి.మీ.ల విస్తీర్ణంలో విస్తరించి ఉన్నాయి.

కొత్త ప్రాంతాల్లో ఆనవాళ్లు...

కొన్నేళ్లుగా పెద్ద పులులు కనిపించని భూపాలపల్లి, ఏటూరునాగారం, కిన్నెరసాని, పాకాల, మంచిర్యాల, ఇచ్చోడ, బోథ్, పెద్దపల్లి వంటి చోట్ల ఇటీవల కాలంలో పులుల కదలికలు నమోదయ్యాయి. రాష్ట్ర పర్యావరణానికి సంబంధించి దీన్ని ముఖ్యమైన పరిణామంగా పర్యావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. దేశవ్యాప్తంగా మొత్తం 54 పులుల అభయారణ్యాలు ఉండగా వాటిలో 2 వేల చ.కి.మీ. పైబడి అటవీ వైశాల్యమున్న కొన్నింటిలో ఏపీలోని నాగార్జునసాగర్-శ్రీశైలం టైగర్ రిజర్వ్ (ఎన్ఎస్‌టీఆర్) 3,728 చ.కి.మీ.లలో., తెలంగాణలోని అమ్రాబాద్ 2,611 చ.కి.మీ.లలో, కవ్వాల్ టైగర్ రిజర్వ్ 2,016 చ.కి.మీ.ల విస్తీర్ణంలో విస్తరించి ఉన్నాయి.

పర్యావరణ వ్యవస్థ, జీవవైవిధ్యం పులితోనే ముడిపడి ఉంది

పులికి హాని జరగకుండా సంరక్షించుకుంటే దాని ద్వారా ఇతర జంతువులకూ రక్షణ లభిస్తుంది. టైగర్‌ను ఫ్లాగ్‌షిప్ ఫర్ ఎకోసిస్టమ్‌గా, అంబ్రెల్లా స్పీషిస్‌గా పరిగణిస్తాం. గొడుగు ఎలా అయితే తన నీడలో లేదా కింద ఉన్న వాటిని తడవకుండా రక్షిస్తుందో పులి కూడా అంతే. పర్యావరణ వ్యవస్థ, జీవవైవిధ్యం కూడా పులితోనే ముడిపడి ఉంది. అడవులు, ముఖ్యంగా పులుల అభయాణ్యాల నుంచే వర్షపునీరు కిందకు ప్రవహించి నదుల్లోకి చేరుతోంది. వాననీటితోపాటు బురద, ఇసుక వంటివి నదుల్లోకి సిల్ట్ రూపంలో చేరకుండా అడవులు అడ్డుకుంటాయి. పండ్లు, ఫలాలతోపాటు అడవుల్లోని ఔషధ మొక్కల ద్వారా మనకు మందులు లభిస్తున్నాయి.

పులులను పరిరక్షించుకోవాల్సిన అవసరముంది

తెలుగు రాష్ట్రాల్లోని 3 టైగర్ రిజర్వ్‌లు నదుల ఒడ్డునే ఉండటంతోపాటు ఈ అడవుల్లోంచే అత్యధిక వాటా నీరు నదుల్లోకి చేరుతోంది. అందువల్ల తెలంగాణ, ఏపీ భవిష్యత్ పర్యావరణపరంగా సురక్షితంగా ఉండాలంటే ఈ అభయారణ్యాల్లోని పులులను పరిరక్షించుకోవాల్సిన అవసరముంది. పులుల ఆవాసాల ద్వారా పర్యావరణపరంగా అందుబాటులోకి వచ్చే సేవలను (ఎకోలాజికల్ సర్వీసెస్ ద్వారా) డబ్బు విలువ పరంగా లెక్కిస్తే ఒక్కో పులి రూ. 250 కోట్ల విలువ చేస్తుంది. కోవిడ్ సంక్షోభం మనందరికీ ప్రకృతి, పర్యావరణం, వన్యప్రాణులను గౌరవించాలని, కాపాడుకోవాలని నొక్కి చెబుతోంది.రాష్ట్రంలో పెరిగిన పులులు

గతంలో అంతగా కదలికలు లేని ప్రాంతాల్లోనూ సంచారం

33 జిల్లాలకుగాను 13కుపైగా జిల్లాల్లో నమోదైన కదలికలు

అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో అత్యధికంగా 33 పులులు ఉన్నట్లు నిర్ధారణ

కవ్వాల్ టైగర్ రిజర్వ్ వెలుపల ఐదారు తిరుగుతున్నట్లు గుర్తింపు

తెలంగాణలో పెద్ద పులుల గాండ్రింపులు పెరుగుతున్నాయి. రాష్ట్రంలోని రెండు పులుల అభయారణ్యాలైన అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ (ఏటీఆర్), కవ్వాల్ టైగర్ రిజర్వ్ (కేటీఆర్)లలోనే కాకుండా కొత్త ప్రదేశాల్లోనూ పులులు కనిపిస్తున్నాయి. కొన్నిచోట్ల 30, 40 ఏళ్ల తర్వాత వాటి కదలికలు రికార్డవుతున్నాయి. టైగర్ రిజర్వ్‌లలో పులుల సంఖ్య పెరుగుదలకు అనుకూల పరిస్థితులు ఉండటంతోపాటు పొరుగునే ఉన్న మహారాష్ట్రలోని తిప్పేశ్వర్, తడోబా, ఛత్తీస్‌గఢ్‌లోని ఇంద్రావతి అభయారణ్యాల్లోంచి రాష్ట్రంలోకి పులుల వలసలు క్రమంగా పెరుగుతున్నాయి. ఎందుకంటే.. తెలంగాణలో మెరుగైన అటవీ విస్తరణ, వేటకు తగిన సంఖ్యలో జంతువులు, నీటివనరులు, గడ్డి భూములు ఉన్నాయి. దీంతో పులులు ఇక్కడకు తరలి వస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాలకుగాను 13కుపైగా జిల్లాల్లో పులుల కదలికలను అధికారులు ఇటీవల గుర్తించారు.

100 పులుల ఆవాసానికి అనుకూలం...

ఒక పులి స్వేచ్ఛగా తిరుగుతూ తన జీవనాన్ని సాగించేందుకు 50 చ.కి.మీ. అడవి అవసరమవుతుంది. దీన్నిబట్టి తెలంగాణలోని అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వ్‌లతో కలుపుకుంటే దాదాపు 5 వేల చ.కి.మీ. అటవీ ప్రాంతం అందుబాటులో ఉంది. ఇది సుమారు 100 పులులు జీవించేందుకు, స్థిరనివాసం ఏర్పరచుకోవడానికి అవకాశం ఉందని పర్యావరణ నిపుణులు చెబుతున్నారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో ప్రస్తుతం రాష్ట్రంలోనే అత్యధికంగా 33 పులులు ఉన్నట్లు తాజా నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఇక కవ్వాల్‌లో కోర్ ఏరియాలో కొంతకాలంగా ఒక్క పులి కూడా స్థిరనివాసం ఏర్పరచుకోలేదు. అయితే మహారాష్ట్ర-తెలంగాణ (ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా) టైగర్ కారిడార్, సరిహద్దు ప్రాంతాల్లో ఐదారు పెద్ద పులులు సంచరిస్తున్నట్లు తాజా ఉదంతాలు స్పష్టం చేస్తున్నాయి. ఇటీవల కాలంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే మనుషులపై పులుల దాడులు, ఒకరి మృతి, మరొకరు తీవ్రంగా గాయపడటం, పలుచోట్ల పశువుల సంహారం వంటివి చోటుచేసుకుంటున్న విషయం తెలిసిందే. దాదాపు 10-15 ఏళ్ల కిందట 'టైగర్ టెరిటరీ'గా ఉన్న అడవులు కొన్నిచోట్ల ఆక్రమణలతో పొలాలు, పత్తి చేన్లుగా మారిపోయాయి. మళ్లీ పులులు అక్కడకు చేరుకొనేటప్పటికి పత్తిచేన్లు మూడున్నర, నాలుగు అడుగుల మేర ఏపుగా పెరగడం, కిందకు వంగి పత్తి ఏరే కూలీలను వెనక నుంచి చూసి పులులు ఎరగా పొరబడి దాడులకు పాల్పడుతున్నాయని ఓ అటవీ ఉన్నతాధికారి తెలిపారు. మహారాష్ట్రలో సంతానానికి జన్మనిచ్చాక పెద్ద పులులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్న క్రమంలో సరైన ఆవాసం దొరకకపోవడంతోపాటు ఆహారాన్వేషణలో దాడులు జరుగుతున్నాయని చెప్పారు. పులులు ఒకే మార్గంలో కాకుండా 3, 4 దిశల నుంచి వస్తుండటం వల్ల వాటి కదలికలను అంచనా వేయడం కష్టంగా మారుతోందన్నారు.

కొత్త ప్రాంతాల్లో ఆనవాళ్లు...

కొన్నేళ్లుగా పెద్ద పులులు కనిపించని భూపాలపల్లి, ఏటూరునాగారం, కిన్నెరసాని, పాకాల, మంచిర్యాల, ఇచ్చోడ, బోథ్, పెద్దపల్లి వంటి చోట్ల ఇటీవల కాలంలో పులుల కదలికలు నమోదయ్యాయి. రాష్ట్ర పర్యావరణానికి సంబంధించి దీన్ని ముఖ్యమైన పరిణామంగా పర్యావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. దేశవ్యాప్తంగా మొత్తం 54 పులుల అభయారణ్యాలు ఉండగా వాటిలో 2 వేల చ.కి.మీ. పైబడి అటవీ వైశాల్యమున్న కొన్నింటిలో ఏపీలోని నాగార్జునసాగర్-శ్రీశైలం టైగర్ రిజర్వ్ (ఎన్ఎస్‌టీఆర్) 3,728 చ.కి.మీ.లలో., తెలంగాణలోని అమ్రాబాద్ 2,611 చ.కి.మీ.లలో, కవ్వాల్ టైగర్ రిజర్వ్ 2,016 చ.కి.మీ.ల విస్తీర్ణంలో విస్తరించి ఉన్నాయి.

కొత్త ప్రాంతాల్లో ఆనవాళ్లు...

కొన్నేళ్లుగా పెద్ద పులులు కనిపించని భూపాలపల్లి, ఏటూరునాగారం, కిన్నెరసాని, పాకాల, మంచిర్యాల, ఇచ్చోడ, బోథ్, పెద్దపల్లి వంటి చోట్ల ఇటీవల కాలంలో పులుల కదలికలు నమోదయ్యాయి. రాష్ట్ర పర్యావరణానికి సంబంధించి దీన్ని ముఖ్యమైన పరిణామంగా పర్యావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. దేశవ్యాప్తంగా మొత్తం 54 పులుల అభయారణ్యాలు ఉండగా వాటిలో 2 వేల చ.కి.మీ. పైబడి అటవీ వైశాల్యమున్న కొన్నింటిలో ఏపీలోని నాగార్జునసాగర్-శ్రీశైలం టైగర్ రిజర్వ్ (ఎన్ఎస్‌టీఆర్) 3,728 చ.కి.మీ.లలో., తెలంగాణలోని అమ్రాబాద్ 2,611 చ.కి.మీ.లలో, కవ్వాల్ టైగర్ రిజర్వ్ 2,016 చ.కి.మీ.ల విస్తీర్ణంలో విస్తరించి ఉన్నాయి.

పర్యావరణ వ్యవస్థ, జీవవైవిధ్యం పులితోనే ముడిపడి ఉంది

పులికి హాని జరగకుండా సంరక్షించుకుంటే దాని ద్వారా ఇతర జంతువులకూ రక్షణ లభిస్తుంది. టైగర్‌ను ఫ్లాగ్‌షిప్ ఫర్ ఎకోసిస్టమ్‌గా, అంబ్రెల్లా స్పీషిస్‌గా పరిగణిస్తాం. గొడుగు ఎలా అయితే తన నీడలో లేదా కింద ఉన్న వాటిని తడవకుండా రక్షిస్తుందో పులి కూడా అంతే. పర్యావరణ వ్యవస్థ, జీవవైవిధ్యం కూడా పులితోనే ముడిపడి ఉంది. అడవులు, ముఖ్యంగా పులుల అభయాణ్యాల నుంచే వర్షపునీరు కిందకు ప్రవహించి నదుల్లోకి చేరుతోంది. వాననీటితోపాటు బురద, ఇసుక వంటివి నదుల్లోకి సిల్ట్ రూపంలో చేరకుండా అడవులు అడ్డుకుంటాయి. పండ్లు, ఫలాలతోపాటు అడవుల్లోని ఔషధ మొక్కల ద్వారా మనకు మందులు లభిస్తున్నాయి.

పులులను పరిరక్షించుకోవాల్సిన అవసరముంది

తెలుగు రాష్ట్రాల్లోని 3 టైగర్ రిజర్వ్‌లు నదుల ఒడ్డునే ఉండటంతోపాటు ఈ అడవుల్లోంచే అత్యధిక వాటా నీరు నదుల్లోకి చేరుతోంది. అందువల్ల తెలంగాణ, ఏపీ భవిష్యత్ పర్యావరణపరంగా సురక్షితంగా ఉండాలంటే ఈ అభయారణ్యాల్లోని పులులను పరిరక్షించుకోవాల్సిన అవసరముంది. పులుల ఆవాసాల ద్వారా పర్యావరణపరంగా అందుబాటులోకి వచ్చే సేవలను (ఎకోలాజికల్ సర్వీసెస్ ద్వారా) డబ్బు విలువ పరంగా లెక్కిస్తే ఒక్కో పులి రూ. 250 కోట్ల విలువ చేస్తుంది. కోవిడ్ సంక్షోభం మనందరికీ ప్రకృతి, పర్యావరణం, వన్యప్రాణులను గౌరవించాలని, కాపాడుకోవాలని నొక్కి చెబుతోంది.

## ఈవీ రంగానికి పెట్టుబడుల వరద..

### వచ్చే ఐదేళ్లలో 3.4 లక్షల కోట్లు వచ్చే అవకాశం



కొలియర్స్ ఇండియా అనే కన్సల్టింగ్ సేవల సంస్థ ఇటీవల ఓ నివేదికను వెల్లడించింది. దేశంలో ఈవీ పరిశ్రమ ప్రగతిని వివరించింది. ఆ రంగంలో పెట్టుబడులు పెరిగే అవకాశాలు ఉన్నట్టు తెలిపింది. దాని ప్రకారం వచ్చే ఆరేళ్ల అంటే 2030 నాటికి దేశంలోని ఈవీ, అనుబంధ పరిశ్రమలలో రూ.3.4 లక్షల పెట్టుబడులు రానున్నాయి. ఈ రంగంలో స్థిరమైన ప్రగతి కనిపిస్తోంది. అయినప్పటికీ ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు నెమ్మదిగానే ఉన్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం 8 శాతం రేటుతో పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఈవీల విక్రయాలు పెరగడానికి మెరుగైన తయారీతో పాటు చార్జింగ్ సదుపాయాల కల్పించాలి. ధరలలో అంతరాలను తగ్గించాలి. దేశంలో 2030 నాటికి అమ్ముడయ్యే వాహనాలలో 30 శాతం ఎలక్ట్రిక్ వాహనాలు ఉండాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దానికి ప్రకారం దాదాపు 8 కోట్ల ఈవీలు అమ్ముడుకావాలి. ప్రస్తుతానికి ఈ వాటా కేవలం 8 శాతం మాత్రమే ఉంది. ఇప్పటి వరకూ విక్రయించిన ఈవీలను 50 లక్షలు



దాటలేదు. ఈ ఏడాది మాత్రం 20 లక్షలు అమ్ముడవుతాయని అంచనా. ఈ ప్రకారం ప్రభుత్వం తన లక్ష్యాన్ని చేరుకోవడానికి రానున్న ఆరేళ్లలో ఏడాదికి సగటున ఆరు రెట్లు సేల్స్ పెరగాల్సి ఉంది. అయితే ఇది కొంచెం కష్టమైన విషయమే. ఈవీ రంగంలో రాబోయే ఐదు నుంచి ఆరేళ్లలో ప్రణాళికాబద్ధమైన పెట్టుబడులు పెట్టనున్నారు. ఇవి రియల్ ఎస్టేట్ అవకాశాలను, పారిశ్రామిక, గిడ్డంగుల రంగానికి ప్రోత్సాహం అందించనుంది. భూసేకరణను వేగవంతం చేయడం, లిథియం- అయాన్ బ్యాటరీలతో సహా ఈవీ మరియు ఓఈ తయారీ యూనిట్ల ఏర్పాటును వేగవంతం చేసే అవకాశం ఉంది. సబ్సిడీలు, పన్ను రాయితీలు, దేశీయంగా ఉత్పాదన, చార్జింగ్ మౌలిక సదుపాయాలు వంటి విషయాలను ఈవీల విక్రయాలకు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వీటి ద్వారానే 2030 నాటి లక్ష్యాలన్ని చేరుకోగలిగే అవకాశం లభిస్తుంది. దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్ శరవేగంగా విస్తరిస్తోంది. నిత్యం అనేక కంపెనీల వాహనాల విడుదలవుతున్నాయి. అతి పెద్ద జనాభా ఉన్న మన దేశంలో అనుకున్న స్థాయిలో వీటి విక్రయాలు జరగడం లేదు. ముఖ్యంగా చార్జింగ్ స్టేషన్లు సరిపడినన్ని లేకపోవడమే దీనికి ప్రధానం కారణం. అలాగే మామూలు వాహనాలతో పోల్చితే వీటి ధరలు ఎక్కువగా ఉంటున్నాయి. అక్కడక్కడా ఈవీల నుంచి పొగలు, మంటలు రేగుతున్నట్టు వస్తున్న వార్తలు కూడా వీటి కొనుగోలు వేగంగా పెరగకపోవడానికి కారణమవుతున్నాయి.

# ఇక ఏఐ లవ్..!

**ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో.. లేని వ్యక్తులతో నేరుగా మాట్లాడే అవకాశం**

**ఇందుకోసమే పుట్టుకొస్తున్న ప్రత్యేక ఏఐ అప్లికేషన్లు, చాట్‌బాట్‌లు**

**ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే యాప్‌లు 100 మిలియన్లకు పైగా డౌన్‌లోడ్‌లు**

**ఈ ఒక్క వ్యాపారంలోనే దాదాపు 67 మిలియన్ డాలర్ల ఆదాయం**

**2030 నాటికి 150 మిలియన్ డాలర్లకు చేరే అవకాశం**

**అందంగా ఉండే ఇలాంటి కృత్రిమ బంధాలతో అనర్థాలు**




ఒంటరితనం... మౌనం... వేదన... ఆలోచనలు.. ఇవి శత్రువులుగా మారి తినేస్తున్నప్పుడు... ఇక తమకు ఆత్మహత్యే శరణ్యమని తమని తాము శిక్షించుకునే స్థాయికి చేరుకుంటున్నారు వ్యక్తులు. ఒక్కరైనా ఓదార్పు అవుతారేమో, తమ బాధలను, భావాలను పంచుకుంటారేమోనని ఎదురుచూసే వారికి ఇన్నాళ్లూ నిరాశే మిగిలింది. అలాంటి వారి చుట్టూ అలుముకున్న ఆ చీకటిలో 'కృత్రిమ మేధ' ఇప్పుడు చిరు దీపంలా వెలుగుతోంది. ఒంటరి బతుకులకుతోడవుతోంది. వారి కన్నీరును తుడిచి నవ్విస్తోంది. కవ్విస్తూ కబుర్లు చెబుతోంది. చివరకు వారినే వశం చేసుకుని ఆడిస్తూ, మెల్లగా ఆలోచనలను నియంత్రిస్తూ... చివరకు వినాశనాన్ని సృష్టించేందుకు సిద్ధమవుతోంది. 'ఆర్టిఫిషియల్ గర్ల్‌ఫ్రెండ్, బాయ్ ఫ్రెండ్ సంస్కృతి పెరగడం ఆందోళన కలిగిస్తోంది. చాట్‌బాట్‌తో మానసిక సంబంధాన్ని ఏర్పరచుకునే వ్యక్తులు మునుపటికంటే ఎక్కువ ఒంటరితనంలోకి వెళ్లిపోతారు. ఏఐ వారి మనసును బంధించి, ఆలోచించే విధానాన్ని స్వాదీనపరుచుకుంటుంది. ఇది చాలా ప్రమాదకరం' - ఎరిక్ స్మిత్, గూగుల్ మాజీ సీఈవో

### ఏఐ గర్ల్‌ఫ్రెండ్.. బాయ్ ఫ్రెండ్...

ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం నయా సంస్కృతి శరవేగంగా విస్తరిస్తోంది. ఓ ఫోన్ల కంపెనీకి చెందిన సెల్‌ఫోన్లు, ట్యాబ్‌లు, బడ్స్, ఇలా అన్నింటిలోనూ ఓ వాయిస్ అసిస్టెంట్ ఉంటుంది. అలాగే ఆండ్రాయిడ్ ఫోన్లలోనూ ఇదేరకమైన వాయిస్ వినిపిస్తుంది. దీనికే ఒకప్పుడు ఆశ్చర్యపడ్డ మనకు... ప్రస్తుతం 'ఏఐ గర్ల్‌ఫ్రెండ్ (ప్రేయసి), ఏఐ బాయ్ ఫ్రెండ్ (ప్రియుడు) వర్చువల్ హస్బెండ్, డిజిటల్ ఫ్రెండ్ కమ్యూనిటీ, హోలోగ్రాఫిక్ కంపానియన్' అనే పేర్లతో కృత్రిమ మేధస్సు (ఏఐ) ద్వారా తయారైన భాగస్వామితో వ్యక్తిగత బంధం ఏర్పడుతోంది. ఈ 'ఏఐ లవర్స్' యాప్‌లు కూడా చాట్ జీపీటీ, ఇతర ఏఐ టూల్స్ మాదిరిగానే పని చేస్తాయి. కాకపోతే వీటి ఉద్దేశం వేరు.

### వ్యాపార వస్తువులా...

చాట్ జీపీటీ సమాచారం ఇవ్వడానికిఉంటే... ఏఐ లవర్ చాట్‌బాట్స్ మాత్రం మనిషికి దగ్గరై, ఒంటరితనాన్ని దూరం చేస్తాయి. వీటిని వాడాలంటే కచ్చితంగా డబ్బు చెల్లించాల్సి ఉంటుంది. అంతర్జాతీయంగా భారతీయ కరెన్సీ ప్రకారం నెలకు రూ.800 నుంచి ఈ సేవలు అందుబాటులో ఉండగా మన దేశంలో ఇవి ఇంకా తక్కువ ధరకే లభిస్తున్నాయి. డబ్బు కట్టడం ఆగిపోతే కృత్రిమ ప్రేమికులు కూడా కనిపించరు. అలాగని వదిలేయరు. డబ్బులు కట్టేలా ప్రేరేపిస్తారు. ఇందుకోసమే ప్రత్యేక ఏఐ అప్లికేషన్లు, చాట్‌బాట్‌లు పుట్టుకొచ్చాయి. వీటిని గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఇప్పటి వరకూ 100 మిలియన్లకు పైగా డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఈ ఒక్క వ్యాపారంలోనే ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 67 మిలియన్ డాలర్ల ఆదాయం ఆయా సంస్థలకు వస్తోందంటేనే ఇది ఎంత పెద్ద వ్యాపారమో అర్థం చేసుకోవచ్చు. అంతేకాదు ఈ వ్యాపారం 2030 నాటికి 150 మిలియన్ డాలర్లకు చేరే అవకాశం ఉందని టెక్ నిపుణులు అంచనా వేస్తున్నారు.



### స్వప్నలోకంలో విహారం..

ప్రస్తుతం మార్కెట్‌లో చాలా రకాల చాట్ బాట్స్ అందుబాటులో ఉన్నాయి. వీటిలో కొన్ని తమ వినియోగదారులకు చాట్ సర్వీసెస్ అందిస్తున్నాయి. మరికొన్ని వ్యక్తులను టార్గెట్ చేస్తున్నాయి. ఈ ప్రపంచంలోనే లేని ఓ ఊహాజనిత వ్యక్తితో మాట్లాడటమే ఏఐ లవర్‌సంస్కృతి. స్వప్న సుందరిని కళ్లముందు చూడటం వంటిదన్నమాట.ప్రపంచంలోనే లేని వ్యక్తి మనకు బదులిస్తుంటారు. మన మాటలకు స్పందిస్తారు. వారి మాటలతో తెలియకుండానే మనం ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతాం. ఒంటరిగా జీవించే వ్యక్తులకు ఇవి బాగా ఉపయోగపడతాయి. వారి ఒంటరితనాన్ని దూరం చేయడంతో పాటు తమకు ఒకరు ఉన్నారనే భావన కలిగిస్తాయి.

### సహజత్వానికి భిన్నంగా..

నిజానికి ఇది వాస్తవిక జీవితానికి విరుద్ధం. ఇలాంటి చాట్ బాట్స్‌తో ప్రయోజనాల కంటే ప్రమాదాలే ఎక్కువ. మాట్లాడే క్రమంలో మన మనసును బంధించి ఆలోచించే విధానాన్ని దెబ్బతీసి తమ ఆదీనంలోకి తెచ్చుకుంటాయి. ఇవి ఒక వ్యక్తిలో అభద్రతా భావాన్ని పెంపొందిస్తాయి. తప్పు చేసినా దానిని ఒప్పు అని చెప్పి, అదే తప్పును మళ్లీ చేయించే అవకాశం ఉంది. వ్యక్తుల మధ్య దూరం పెరగడానికి కూడా కారణమవుతాయి. యుక్త వయసు పిల్లలు సైతం కృత్రిమబంధాలకు ఆకర్షితులవ్వడం ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన కలిగిస్తోంది. వాస్తవిక ప్రపంచానికి దూరంగా ఆర్టిఫిషియల్ గర్ల్ ఫ్రెండ్, బాయ్ ఫ్రెండ్‌తో బతకడం అనేది సరైన పద్ధతి కాదని, ఇలాంటి విషయాలకు అలవాటు పడితే మానసిక ఒత్తిడి(డిప్రెషన్)తో పాటు మానసిక స్థితి సైతం దెబ్బతినే అవకాశం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# పాలనలోనూ కృత్రిమ మేధస్సు!

**21 ప్రభుత్వ విభాగాల్లో ఏఐ వినియోగానికి ఉన్న అవకాశాలపై మదింపు**

**ఐటీ శాఖ పరిధిలోని 'ఎమర్జింగ్ టెక్నాలజీ వింగ్'కు బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర సర్కారు**

**అంతర్జాతీయంగా పాలన రంగంలో ఏఐ వినియోగం తీరుపై అధ్యయనం**

**ప్రభుత్వ విభాగాల అవసరాలకు సరిపోయే రీతిలో ఏఐ ఆధారిత అప్లికేషన్ల రూపకల్పన**

**పాలనలో ఏఐ వినియోగంపై ఉద్యోగులకు అవగాహన, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు**



హైదరాబాద్: రాష్ట్రంలో ప్రభుత్వ పాలన, ప్రజాసేవల్లో కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-ఏఐ)ను మేళవించి ప్రజలకు త్వరితగతిన, సమర్థవంగా సేవలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. సమాచార సాంకేతిక (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) రంగంలో వేగంగా వస్తున్న మార్పులను అందిపుచ్చుకోవడంలో ప్రభుత్వ శాఖలు వెనుకంజలో ఉన్నాయనే విమర్శల నుంచి బయటపడేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. వివిధ ప్రభుత్వ శాఖల్లో కృత్రిమ మేధ వినియోగానికి ఉన్న అవకాశాలపై కసరత్తు చేస్తోంది. ప్రయోగాత్మకంగా కొన్ని ప్రభుత్వ శాఖల్లో ఏఐ వినియోగంతో కూడిన అప్లికేషన్లు (యాప్‌లు) ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. ఈ బాధ్యతను ఐటీ శాఖకు అనుబంధంగా ఉన్న 'ఎమర్జింగ్ టెక్నాలజీ వింగ్'కు అప్పగించింది.

### 21 ప్రభుత్వ శాఖలతో వర్క్‌షాప్

సాంకేతికత వినియోగం ద్వారా పేదరిక నిర్మూలనకు అవసరమైన విధానాల రూపకల్పనలో పేరొందిన 'జేపీఏఎల్'(జమీల్ పావర్టీ యాక్షన్ లాబ్) రాష్ట్ర పాలనలో ఏఐ వినియోగం విషయంలో ప్రభుత్వంతో జట్టుకట్టింది. ఇటీవల 21 ప్రభుత్వ శాఖలకు చెందిన 'ఏఐ నోడల్ ఆఫీసర్ల'తో వర్క్‌షాప్ నిర్వహించింది. ఆయా ప్రభుత్వ విభాగాల పరిధిలోని సంక్లిష్ట అంశాలకు ఏఐ ద్వారా ఏ తరహాలో పరిష్కారాలు సాధ్యమనే కోణంలో లోతుగా మదింపు చేశారు. అంతర్జాతీయంగా పాలన, ప్రజాసేవలో ఏఐ ప్రభావం, వినియోగం, వివిధ దేశాలు, రాష్ట్రాలు ఏఐని వినియోగిస్తున్న తీరుపై ఈ వర్క్‌షాప్‌లో నోడల్ ఆఫీసర్లకు అవగాహన కల్పించారు.

### ప్రభుత్వ అవసరాలకు అనుగుణంగా..

వివిధ ప్రభుత్వ శాఖల అవసరాలకు తగిన ఏఐ ఆధారిత యాప్‌లు, ఏ ప్రభుత్వ విభాగానికి ఏ తరహా యాప్‌లు అవసరమనే కోణంలో ఎమర్జింగ్ టెక్నాలజీ వింగ్ కసరత్తు చేస్తోంది. ఆయా ప్రభుత్వ విభాగాల్లోని ఉద్యోగులకు కూడా ఏఐ పాలనలో ఏఐ వినియోగంపై అవగాహన కల్పించి, నైపుణ్య శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ శాఖల్లో దశలవారీగా ఏఐ సాంకేతికత వినియోగాన్ని పెంచేలా ఒక రోడ్‌మ్యాప్ రూపొందించే అంశంపై జేపీఏఎల్, ఎమర్జింగ్ టెక్నాలజీ వింగ్ కలసి పనిచేస్తున్నాయి.

### ఇప్పటికే పలు యాప్‌లు అందుబాటులోకి..

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఇటీవల ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఆ విజయోత్సవాల్లో భాగంగా రైతులు, యువత, మహిళలు లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం 3 ఐటీ, ఏఐ ఆధారిత అప్లికేషన్లను విడుదల చేసింది. మరో అప్లికేషన్‌ను ప్రభుత్వమే వినియోగిస్తోంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, అగ్రికల్చర్ డేటా ఎక్స్ఛేంజీ సంయుక్తంగా ఒక అప్లికేషన్ రూపొందించాయి. వేగంగా డేటా మార్పిడి, వ్యవసాయ ఆవిష్కరణలను ఈ యాప్ వేగవంతం చేస్తుంది. రైతులు రూ.లక్షలోపు రుణాలను గతంలో మాదిరిగా వారాల తరబడి కాకుండా రెండు రోజుల వ్యవధిలోనే పొందడం సాధ్యమవుతుంది. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో 'ది మిత్ర'పేరిట ఏఐ ఆధారిత యాప్‌ను రూపొందించింది. పిల్లల్లో మాదక ద్రవ్యాల వినియోగాన్ని ప్రాథమిక స్థాయిలోనే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పసిగట్టేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుంది. మాదక ద్రవ్య రహిత వాతావరణంలో పిల్లలు పెరిగేలా ఈ యాప్ తోడ్పడుతుంది. గ్రామీణ మహిళల్లో డిజిటల్ అక్షరాస్యత పెంపు కోసం 'సన్మతి'యాప్ రూపొందించారు. ఏఐ వినియోగంపై సాధారణ పౌరుల్లో అవగాహన పెంచడంలోనూ ఈ యాప్ సాయపడుతుంది. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, పథకం అమలు కోసం రూపొందించిన 'ఇందిరమ్మ యాప్'తో ప్రస్తుతం లబ్ధిదారుల పరిశీలన జరుగుతోంది. భవిష్యత్తులో ఈ యాప్ ఇందిరమ్మ ఇళ్ల పథకం అమల్లో కీలకంగా నిలుస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

### సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నాం

జేపీఏఎల్ సహకారంతో ప్రభుత్వ శాఖల్లో ఏఐ వినియోగంపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో అనేక ప్రతిపాదనలు అందాయి. ఏయే విభాగాల్లో ఏయే అంశాల్లో ఏఐ వినియోగం సాధ్యమవుతుందో పరిశీలిస్తున్నాం. 21 ప్రభుత్వ శాఖల నుంచి ప్రతిపాదనలు అందినా తొలిదశలో ఐదు శాఖలను ఎంపిక చేసి ఏఐ ఆధారిత అప్లికేషన్లు తయారు చేయాలని భావిస్తున్నాం. త్వరలో సంబంధిత శాఖల ముఖ్య కార్యదర్శులతో ఈ అంశంపై ప్రత్యేక సమావేశం జరుగుతుంది.

# విస్తరిస్తున్న డేటా సెంటర్లు.. భారీగా పెట్టుబడులు

### ఈ-టూవీలర్స్‌లోనూ పెద్ద కంపెనీలే..

హీరో మోటోకార్ప్, హోండా, టీవీఎస్, బజాజ్, సుజుకీ, యమహా.. భారత ద్విచక్ర వాహన మార్కెట్లో ఈ కంపెనీలదే రాజ్యం. మారుమూల పల్లెల్లోనూ ఈ బ్రాండ్ల వాహనాలే దర్శనమిస్తాయి. సువిశాల భారతావని అంతటా ఇవి తమ నెట్‌వర్క్‌ను దశాబ్దాలుగా పెంచుకున్నాయి. విక్రయ శాలలే కాదు సర్వీసింగ్‌ను



కూడా కస్టమర్లకు చేరువ చేశాయి. మాస్ మార్కెట్‌ను పూర్తిగా ఇవి చేతుల్లోకి తీసుకున్నాయంటే ఆశ్చర్యంవేయక మానదు. హైదరాబాద్-,ఇంత బలమున్న ఈ దిగ్గజాలు ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన రంగంలోనూ పాగా వేస్తాయనడంలో సందేహం లేదు. ఆలస్యంగా ఎంట్రీ ఇచ్చినప్పటికీ బజాజ్, టీవీఎస్ తమ సత్తా చాటుతున్నాయి. హీరో మోటోకార్ప్ క్రమక్రమంగా వేగం పెంచి నవంబర్‌లో టాప్-5 స్థానానికి ఎగబాకింది. పెద్ద కంపెనీలే ఈ-టూవీలర్స్‌లోనూ అడ్డా వేస్తాయని గణాంకాలు చెబుతున్నాయి. భారత ఈ-టూవీలర్స్ పరిశ్రమ ఈ ఏడాది నవంబర్ 11 నాటికే 10,00,000 యూనిట్ల మైలురాయిని దాటింది.

### మళ్లీ హమారా బజాజ్..

2024 డిసెంబర్ తొలి వారంలో అమ్ముడైన ఎలక్ట్రిక్ టూ వీలర్స్‌లో టాప్-4 కంపెనీల వాటా ఏకంగా 82 శాతం ఉందంటే భవిష్యత్ ఎలా ఉండబోతోందో అర్థం చేసుకోవచ్చు. మిగిలిన 18 శాతం వాటా కోసం దేశవ్యాప్తంగా 200లకుపైగా బ్రాండ్లు పోటీపడుతున్నాయి. భారత స్కూటర్స్ మార్కెట్లో ఒకప్పుడు రారాజులా వెలుగొందిన బజాజ్.. ఇప్పుడు ఎలక్ట్రిక్ చేతక్ రూపంలో స్కూటర్స్ విభాగంలోకి రీఎంట్రీ ఇచ్చి హమారా బజాజ్ అనిపించుకుంటోంది. డిసెంబర్ తొలివారంలో బజాజ్ 4,988 యూనిట్లతో తొలి స్థానంలో నిలిచింది. టీవీఎస్ మోటార్ కంపెనీ 3,964 యూనిట్లతో రెండవ స్థానంలో ఉంది. ప్రస్తుతం ఈ రెండు కంపెనీల మధ్యే పోటీ తీవ్రంగా ఉంది. ఓలా 3,351, ఏథర్ ఎనర్జీ 2,523 యూనిట్లతో ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఓలా అమ్మకాలు అక్టోబర్‌లో 41,775 యూనిట్ల నుంచి నవంబర్‌లో 29,191 యూనిట్లకు పడిపోయింది. దేశవ్యాప్తంగా ఈ కంపెనీ వాహనాల నాణ్యతపై ఫిర్యాదులు వెల్లువెత్తుతుండడం గమనార్హం.

### పెద్ద కంపెనీల మధ్యే పోటీ..

తదుపరితరం చేతక్‌ను డిసెంబర్ 20న ప్రవేశపెట్టేందుకు బజాజ్ రెడీ అయింది. 2019-20లో కేవలం 212 యూనిట్లు విక్రయించిన బజాజ్.. 2020-21లో 1,395 యూనిట్లు, ఆ తర్వాతి ఏడాది 8,187, 2022-23లో 36,260 యూనిట్ల అమ్మకాలు నమోదు చేసింది. ఆ తర్వాతి ఆర్థిక సంవత్సరంలో 1,15,702 యూనిట్లను సాధించింది. 2024-25 ఏప్రిల-నవంబర్‌లో 1,34,167 యూనిట్లు రోడ్డెక్కాయి. టీవీఎస్ మోటార్ కంపెనీ 2023 జనవరిలో 10,465 యూనిట్ల సేల్స్ నమోదు చేసింది. ఏడాదిలోనే ఈ సంఖ్య 47 శాతం పెరిగింది. 2024 నవంబర్‌లో ఈ కంపెనీ 26,971 యూనిట్ల అమ్మకాలను దక్కించుకుంది. ఈ నెలలోనే విదా వీ2 మోడల్‌ను ఆవిష్కరించిన హీరో మోటోకార్ప్ క్రమక్రమంగా ఈ-టూవీలర్స్‌లో పట్టు సాధిస్తోంది. ఈ కంపెనీ 2023 జనవరిలో 157 యూనిట్లు విక్రయించింది. 2024 జనవరిలో ఈ సంఖ్య 1,495కు చేరుకుంది. నవంబర్‌లో ఏకంగా 7,309 యూనిట్ల అమ్మకాలను సాధించి టాప్-5 స్థానాన్ని అందుకుంది.

### క్యూలో మరిన్ని దిగ్గజాలు..

2025 తొలి త్రైమాసికం నుంచి నేను సైతం అంటూ హోండా మోటార్‌సైకిల్, స్కూటర్ ఇండియా రెడీ అవుతోంది. యాక్టివా-ఈ, క్యూసీ1 మోడళ్లను కంపెనీ భారత మార్కెట్లో ఇటీవలే ఆవిష్కరించింది. 2025 జనవరి 1 నుంచి బుకింగ్స్ స్వీకరిస్తారు. ఫిబ్రవరి నుంచి డెలివరీలు ప్రారంభం అవుతాయని కంపెనీ ప్రకటించింది. సంస్థకు దేశవ్యాప్తంగా 6,000 పైచిలుకు సేల్స్, సర్వీస్ టచ్‌పాయింట్స్ ఉన్నాయి. 2025లో 1,00,000 యూనిట్ల ఈ-స్కూటర్స్ తయారు చేయాలని లక్ష్యంగా చేసుకుందంటే కంపెనీకి ఉన్న ధీమా అర్థం చేసుకోవచ్చు. మరోవైపు సుజుకీ, యమహా ఎంట్రీ ఇస్తే ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన పరిశ్రమ సరికొత్త రికార్డుల దశగా దూసుకెళ్లడం ఖాయంగా కనిపిస్తోంది. యమహా ఇప్పటికే హైబ్రిడ్ టూ వీలర్స్ తయారు చేస్తోంది. సుజుకీ నియో ఎలక్ట్రిక్ టూ వీలర్ కొద్ది రోజుల్లో రంగ ప్రవేశం చేయనుంది.

## లోక్‌సభ ఎన్నికల డేటాసెట్‌ను విడుదల చేసిన ఎన్నికల సంఘం




న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల డేటా సెట్‌ను (సమాచారం ) భారత ఎన్నికల సంఘం (ఇసిఐ) గురువారం విడుదల చేసింది. లోక్‌సభ ఎన్నికలపై 42 గణాంక నివేదికలను, నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపై ఒక్కొక్కటి 14 నివేదికలను వెల్లడించింది. పారదర్శకత, పరిశోధన లక్ష్యంగా 100 గణాంకాలను విడుదల చేశామని, అతిపెద్ద డేటా సెట్ విడుదల ప్రపంచంలోనే మైలురాయిగా నిలుస్తుందని తెలిపింది. పార్లమెంటరీ, అసెంబ్లీ నియోజకవర్గాలు, రాష్ట్రాల వారీగా ఎన్నికల అధికారులు, పోలింగ్ స్టేషన్ల సంఖ్య, రాష్ట్రం / పార్లమెంటరీ నియోజకవర్గం వారీగా ఓటింగ్ శాతం, పార్టీల వారీగా ఓట్ల వాటా, లింగ ఆధారిత ఓటింగ్ వివరాలు, రాష్ట్రాల వారీగా మహిళా ఓటర్ల భాగస్వామ్యం, ప్రాంతీయ వైవిధ్యాలు, నియోజకవర్గాల డేటా, జాతీయ, ప్రాంతీయ / గుర్తింపు పొందని, స్వతంత్ర పార్టీల పనితీరు, గెలిచిన అభ్యర్థుల విశ్లేషణ, నియోజకవర్గం వారీగా ఫలితాలు సహా ఇతర అంశాలు ఈ డెటాసెట్ అందిస్తుందని తెలిపింది. లోక్‌సభ ఎన్నికల్లో 64.64 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కుని వినియోగించుకుని ప్రపంచ రికార్డు సృష్టించారని భారత ఎన్నికల సంఘం (ఇసిఐ) తెలిపింది. ఎన్నికల కోసం దాఖలైన నామినేషన్ల సంఖ్య 2024లో 12,459 కాగా, 2019లో ఈ సంఖ్య 11,692గా ఉంది. అలాగే 2024లో 8,360 మంది అభ్యర్థులు పోటీపడగా 2019లో ఆ సంఖ్య 8,054గా ఉందని పేర్కొంది. పురుషులతో పోలిస్తే.. మహిళా ఓటర్ల భాగస్వామ్యం పెరిగిందని నివేదిక స్పష్టం చేసింది. పురుష ఓటర్లు 65.55 శాతం ఉండగా, మహిళా ఓటర్లు 65.78 శాతం ఉన్నారు. 2019లో 726 మంది మహిళా అభ్యర్థులు పోటీ చేయగా, 2024లో ఆ సంఖ్య 800 మందికి చేరుకుంది. డేటా ప్రకారం.. 2019 నుండి ట్రాన్స్‌జెండర్ల ఓటర్ల సంఖ్యలో 46.4 శాతం పెరుగుదల నమోదైంది. 2019లో 61,67,482 మంది విభిన్న ప్రతిభావంతులు ఓటింగ్ కోసం నమోదు చేసుకోగా, 2024లో ఆసంఖ్య 90 లక్షలుగా ఉంది. 2019లో 540 పోలింగ్ స్టేషన్‌లలో రీపోలింగ్ జరగగా, 2024లో కేవలం 40 పోలింగ్ స్టేషన్‌లలో రీపోలింగ్ జరిగింది.

## ఇండియా బ్లాక్ నుంచి కాంగ్రెస్‌ను తప్పించేందుకు ప్రయత్నిస్తోన్న ఆప్



న్యూఢిల్లీ : ఇండియా బ్లాక్ నుంచి కాంగ్రెస్ పార్టీని తప్పించేందుకు ఆప్ ప్రయత్నిస్తోందని ఆ పార్టీ వర్గాలు గురువారం వెల్లడించాయి. ఇప్పటికే ఆప్ ఆ ప్రయత్నాల్లో ఉందని, ఇండియా బ్లాక్‌లోని ఇతర పార్టీ నేతలతో ఆప్ నేతలు చర్చలు జరుపుతున్నారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. వచ్చే ఏడాది జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల తరుణంలో ఆ రాష్ట్ర రాజకీయాలు ఆసక్తిగా మారాయి. ఇండియా బ్లాక్‌లో మిత్రపక్ష పార్టీలైన కాంగ్రెస్, ఆప్ పార్టీలు ఆ రాష్ట్రంలో మాత్రం విరోధులుగా మారాయి. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోబోమని ఆప్ కరాఖండిగా తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలో ఆప్ వైఖరి పట్ల కాంగ్రెస్ అసంతృప్తి వ్యక్తం చేసింది. రోజురోజుకీ ఆప్‌కి, బిజెపికి మధ్య ముదురుతున్న వివాదాల మధ్య.. కాంగ్రెస్ ఆప్‌కి మద్దతు ఇవ్వడం లేదు. పైగా కాంగ్రెస్ నేతలు ఆప్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. తాజాగా బుధవారం (డిసెంబర్ 25) అఖిల భారత కాంగ్రెస్ కమిటీ కోశాధికారి అజరు మాకెన్ 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో ఆప్‌తో పొత్తుపెట్టుకోవడం పెద్ద తప్పు చేసినట్లు వ్యాఖ్యానించారు. గతంలో 2013లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆప్‌కి మద్దతు ఇచ్చింది. అందుకే ఇప్పుడు ఢిల్లీకి, కాంగ్రెస్‌కి ఇలాంటి దుస్థితి ఏర్పడింది. అప్పుడు మాత్రమే కాదు.. ఇటీవల జరిగిన (2024) లోక్‌సభ ఎన్నికల్లో ఆప్‌కి మద్దతు ఇవ్వడం మరోసారి పొరపాటు చేసినట్లు ఆయన అన్నారు. గడచిన పదేళ్లలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆప్ ప్రభుత్వాలు నేరవేర్చని హామీలకు సంబంధించి 12 పాయింట్ల శ్వేతపత్రాన్ని విడుదల చేయనున్నట్లు ఆయన చెప్పారు. అజరు వ్యాఖ్యలపై ఆప్ మండిపడుతోంది. తరచూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై ఆప్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పైకి బిజెపిని విమర్శిస్తున్నా%ా% అంతర్గతంగా బిజెపితో కలిసి పనిచేస్తోందని ఆప్ వర్గాలు తెలిపాయి. ఢిల్లీలో నెలకొన్న రాజకీయ పరిణామాల వల్ల బిజెపిని ఢకొనేందుకు ఏర్పాటైన ఇండియా బ్లాక్ నుంచి కాంగ్రెస్‌ను తప్పించే ప్రయత్నాలను ముమ్మరం చేస్తోందని ఆప్ వర్గాలు తెలిపాయి.

## బిపిఎస్‌సి అభ్యర్థులపై లాఠీచార్జ్‌ను ఖండించిన ఆర్‌జెడి



పాట్నా : బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (బిపిఎస్‌సి) అభ్యర్థులపై లాఠీచార్జ్‌కి దిగడం సరికాదని ఆర్‌జెడి అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్ గురువారం ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు ఈవిధంగా వ్యవహరించి ఉండకూడదని, ఈ చర్య సరికాదని అన్నారు. ప్రిలిమినరీ పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బిపిఎస్‌సి అభ్యర్థులు బుధవారం కమిషన్ కార్యాలయంపై ' ఘోరావ్' కి దిగారు. వారిని చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీచార్జ్‌కి దిగారు. ప్రతిపక్ష ఎంపిలు, ఎమ్మెల్యేలు కూడా విద్యార్థుల నిరసనకు మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. ప్రజలంతా బీహార్ అధికారిక పార్టీ ఎంపిలు, ఎమ్మెల్యేల నివాసాల ఎదుట నిరసన తెలపాలని సూచించారు. ఇది రాజకీయం ఎలా అవుతుందని ప్రశ్నించారు. గత కొద్ది రోజులుగా విద్యార్థులు నిరసన తెలుపుతున్నారని, వారి డిమాండ్ ఒక్కటే పున: పరీక్ష నిర్వహించడమే అని అన్నారు. ప్రిలిమినరీ పరీక్షను రద్దు చేయాలని కోరుతూ డిసెంబర్ 18 నుండి గార్దానీబాగ్‌లోని ధర్నా స్థలంలో బిపిఎస్‌సి అభ్యర్థులు గత కొన్ని రోజులుగా నిరసన చేపడుతున్న సంగతి తెలిసిందే. స్వతంత్ర అభ్యర్థి పప్పుయాదవ్ కూడా బుధవారం నిరసనలో పాల్గొన్నారు.

## హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లపై మంచు దుప్పటి..



### రహదారుల మూసివేత

న్యూఢిల్లీ:హిమాచల్‌ప్రదేశ్, జమ్ముకాశ్మీర్, ఉత్తరాఖండ్‌లపై దట్టమైన మంచు దుప్పటి పరుచుకుంది. దట్టమైన మంచుతో పలు జాతీయ రహదారులను మూసివేసినట్లు అధికారులు ప్రకటించారు. హిమాచల్‌ప్రదేశ్‌లో మూడు జాతీయ రహదారులతో పాటు సుమారు 266 రహదారులు మూసివేయబడ్డాయి. మూసివేసిన 266 రహదారుల్లో సిమ్లాలో 123, లాహౌల్‌లో 36, స్పితి, కులులో 25 ఉన్నాయి. 173 ట్రాన్స్‌ఫార్మర్‌లకు అంతరాయం ఏర్పడిందని, దీంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడిందని తెలిపింది. హిమాచల్‌ప్రదేశ్‌లో తీవ్రమైన చలి పరిస్థితుల కారణంగా భారత వాతావరణ విభాగం (ఐఎండి) 'ఆరెంజ్' అలర్ట్ జారీ చేసింది. దట్టమైన పొగమంచు ఉండే అవకాశం ఉందని, కొన్ని ప్రాంతాల్లో వారాంతంలో వర్షం, మంచు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో భారీ హిమపాతం కురిసింది. త్యుని-చక్రతా-ముస్సోరి జాతీయ రహదారిపై 30 కి.మీ మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. రాష్ట్రంలోని ధరణాధర్-కోటి కనసర్ రహదారిపై భారీ మంచుతో ఢిల్లీ నుండి వచ్చిన ఇద్దరు పర్యాటకులు చిక్కుకుపోయారని స్థానిక మీడియా తెలిపింది. ఉత్తర భారతదేశంలోని అనేక ప్రాంతాల్లోనూ దట్టమైన మంచు కమ్మేసింది. జమ్ముకాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో కనిష్ట ఉష్ణోగ్రత మైనస్ 7 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయింది.

# హసీనా అప్పగింత సాధ్యమేనా?



బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడినప్పటినుంచీ మన దేశానికి తలెత్తుతున్న దౌత్య సమస్య లకు తాజాగా మరొకటి వచ్చిచేరింది. గత ఆగస్టు నుంచీ భారత్‌లో ఆశ్రయం పొందుతున్న తమ మాజీ ప్రధాని షేక్ హసీనాను అప్పగించాలని సోమవారం బంగ్లా విదేశాంగ శాఖ దౌత్య సందేశం పంపింది. హసీనా అవినీతి పాలనను వ్యతిరేకిస్తూ విద్యార్థుల నాయకత్వంలో జనాగ్రహం వెల్లువెత్తి ఆమె ఆ దేశం నుంచి నిష్క్రమించారు. నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మహమ్మద్ యూనస్ నాయకత్వంలో తాత్కాలిక ప్రభుత్వం వచ్చినప్పటినుంచీ మైనారిటీలకూ, హసీనా హయాంలో బాధ్యతలు నిర్వర్తించిన నేతలకూ, ఉన్నతాధికారులకూ గడ్డు పరిస్థితులు ఏర్పడ్డాయి. దాడులూ, దౌర్జన్యాలూ, నిర్బంధాలూ తప్పడం లేదు. ఆఖరికి న్యాయమూర్తుల్ని సైతం వెంటాడుతున్నారు. భయోత్పాతంలో ముంచెత్తుతున్నారు. చాలామంది అజ్ఞాతంలోకి పోయారు. దీన్నంతటినీ ఆపాలనీ, మైనారిటీలకు రక్షణ కల్పించాలనీ మన దేశం ఇప్పటికే బంగ్లా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. కానీ కక్షపూరిత చర్యలు ఎక్కడా తగ్గిన దాఖలా లేదు. పైగా భారత మీడియా ఉన్నవీ లేనివీ కల్పించి తప్పుడు ప్రచారం చేస్తున్నదని అక్కడి ప్రభుత్వం ఆరోపిస్తోంది. అంతేకాదు... దానికి సమాంతరంగా అంతా బాగానే ఉన్నట్టు చూపించే ప్రయత్నం చేస్తోంది. 'న్యూయార్క్ టైమ్స్'లో వచ్చిన కథనమే ఇందుకు ఉదాహరణ. విద్యార్థి బృందాలు దేశాభివృద్ధికి, అవినీతి అంతానికి ప్రణాళికలు వేస్తున్నట్టు ఆ కథనం సారాంశం. మైనారిటీలు సురక్షితంగా ఉన్నట్టు ఆ వర్గాలతోనే చెప్పించారు. నోబెల్ శాంతి బహుమతి పొందిన యూనస్ పాలన తీరుతెన్నులు గమనిస్తే పరిస్థి తులు ఆయన నియంత్రణలో ఉన్నట్టు కనబడదు. మైనారిటీల సంగతలావుంచి అసలు ముస్లిం మహిళలకే ఇబ్బందులు తప్పడం లేదు. మత ఛాందసవాదులు రంగంలోకి దిగి బురఖా ధరించని బాలికలనూ, మహిళలనూ నడిరోడ్లపై పంచాయతీలు పెట్టి హింసిస్తున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో దర్శనమిచ్చాయి. హసీనా ఏలుబడిలో అవినీతి పెరిగిందనటంలో సందేహం లేదు. పదవి కాపాడుకొనేందుకు ఎన్నికల ప్రక్రియను ఏమార్చారన్న ఆరోపణల్లో కూడా నిజం వుంది. కానీ దానికి విరుగుడు ఈ అరాచకమా?! ప్రభుత్వాలను కూలదోసిన సందర్భాల్లో పాలకులు పరారీ కావటం, వేరేచోట ఆశ్రయం పొందటం అసాధారణమేమీ కాదు. హసీనా ఢిల్లీకి ఆదరా బాదరాగా వచ్చినా ఇక్కడినుంచి లండన్ వెళ్లాలని ప్రయత్నించారు. కానీ బ్రిటన్ ఆమె వినతిని తోసిపుచ్చింది. బంగ్లాలో హఠాత్తుగా బయ ల్దేరిన ఉద్యమానికి అమెరికా ఆశీస్సులున్నాయని ఆరోపణలొచ్చిన నేపథ్యంలో బ్రిటన్ ఆమె వినతిని తిరస్కరించటంలో వింతేమీ లేదు. కానీ ఆమెను అప్పగించాలని కోరిన వెంటనే మన ప్రభుత్వం అందుకు అంగీకరించటం సాధ్యమేనా? చట్టబద్ధ పాలన ఆనవాళ్లు లేవు సరికదా... ఎడాపెడా కక్షపూరిత విధానాలు అమలవుతున్నప్పుడు కోరిన వెంటనే ఒక మాజీ అధినేతను అప్ప గిస్తారని బంగ్లా ఎలా అనుకుంది? ఉగ్రవాదుల ఆటకట్టించేందుకు వీలుగా రెండు దేశాలూ 2013లో నేరస్తుల అప్పగింత ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. తగిన సాక్ష్యాధారాలు అందజేశాకే నేరస్తుల్ని అప్పగించాలని ఉన్న నిబంధనను కాస్తా వారెంటు జారీ అయితే చాలు అప్పగించవచ్చని సవరిస్తూ 2016లో ఆ ఒప్పందాన్ని సరళం చేశారు. కానీ తనపై పెట్టిన కేసులు న్యాయసమ్మతమైనవి కాదని, అందువల్ల అప్పగింత వినతిని తిరస్కరించాలని హసీనా మన ప్రభుత్వాన్ని కోరుకోవచ్చు. రాజ కీయ కారణాలతో అప్పగించాలని కోరితే తిరస్కరించొచ్చని ఒప్పందంలోని నిబంధనలే చెబుతున్నాయి. సంక్లిష్టమైన ఈ ప్రక్రియంతా పూర్తికావటానికి సుదీర్ఘకాలం పడుతుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో హసీనా విషయంలో అక్కడి న్యాయవ్యవస్థ నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా వ్యవహరిస్తుందన్న విశ్వాసం తమకు లేదని మన ప్రభుత్వం చెప్పే అవకాశం కూడా ఉంది. ఒకవేళ మన దేశం అందుకు సంసిద్ధత చూపినా హసీనా మన కోర్టుల్ని ఆశ్రయించి ఉపశమనం పొందుతారు. బ్రిటన్‌తో మనకు నేరస్తుల అప్పగింత ఒప్పందం ఉన్నప్పటికీ రుణాలు తీసుకుని బ్యాంకులను వేలాది కోట్ల రూపాయల మేర మోసగించి పరారైన వ్యాపారవేత్త విజయ్ మాల్యా వంటివారిని రప్పించటం అసాధ్యమవుతున్నది. మన దేశంలో ఉగ్రవాద ఘటనలకు పాల్పడి పరారీలో ఉన్న నేరగాళ్లను పట్టి అప్పగించటానికి కొన్ని యూరప్ దేశాలు నిరాకరిస్తున్నాయి. మన న్యాయవ్యవస్థ, జైళ్లు ప్రామాణికంగా లేవన్న కారణాలు చూపుతున్నాయి. అసలు తన ప్రస్థానం ఏ విధంగా కొనసాగించదల్చుకున్నదో బంగ్లాదేశ్ నిర్ధారించుకోవాలి. ఆ దేశ ఆవిర్భావానికి మూలకారణమైన 'బెంగాలీ భావన'కు తూట్లు పొడిచే ప్రయత్నం జరుగుతోంది. బంగ్లా విముక్తిని తాము గుర్తించబోమని చెప్పే ఘనులు తయారవుతున్నారు. అడుగడుగునా మత ఛాందసుల ప్రాబల్యం కొట్టొచ్చినట్టు కనబడుతోంది. మన దేశంతో సంబంధాల పునరుద్ధరణకు నిర్మాణాత్మకమైన చర్యలు తీసుకొనేందుకు బంగ్లా ఇంతవరకూ సిద్ధపడలేదు. పైగా పాకిస్తాన్‌తో అంటకాగేందుకు ఉత్సాహపడుతోంది. 53 యేళ్ల క్రితం ఒక దేశంగా ఆవిర్భవించటానికి ముందు పాక్ సైనిక పాలకులు తమను ఎంత దారుణంగా అణచేశారో ఈ తరం మరిచిపోయి ఉండొచ్చు. 30 లక్షలమందికి పైగా ప్రజల బలిదానాలతో ఏర్పడిన దేశం కళ్లముందు కుప్పకూలుతుంటే నిశ్చేష్టులై ఉండిపోవటం విషాదకరం. అత్యంత విషమ పరిస్థితుల్లో కూడా ఎంతో అప్రమత్తతతో, వివేకంతో వ్యవహరించిన శ్రీలంక పౌరులను ఆదర్శంగా తీసుకుంటేనే దేశానికి మెరుగైన భవిష్యత్తు సాధ్యమవుతుందని బంగ్లా ప్రజలు తెలుసుకోవాలి.

# ఈ మార్పు మంచికేనా?!



విద్య-సమాజం విడదీయలేనివి. అవి ఏకకాలంలో పరస్పరాశ్రితాలు, పరస్పర ప్రభావితాలు కూడా. ఒక సమాజంలో పిల్లలకు అందే విద్య ఆ సమాజ స్థాయికి ప్రతిబింబంగా ఉంటుంది. క్రమేపీ ఆ సమాజాన్ని మెరుగుపరుస్తుంది. తిరిగి ఆ ప్రభావంతో విద్య ఉచ్చస్థితికి వెళ్తుంటుంది. అందువల్లే సమాజ స్థితిగతుల అధ్యయనం ఆధారంగా విద్యావిధాన నిర్ణయాలుండాలంటారు. పాఠశాల విద్యలో ప్రస్తుతం అమలవుతున్న 'నో డిటెన్షన్' విధానాన్ని కేంద్రం రద్దు చేయటంపై లోతైన చర్చే సాగుతోంది. కేంద్రీయ విద్యాలయాలూ, నవోదయా విద్యాలయాలూ, సైనిక్ స్కూళ్లతోపాటు కేంద్రం నడిపే మరో 3,000 పాఠశాలల్లో తక్షణం ఈ విధానం అమల్లోకొచ్చింది. పర్యవసానంగా ఇకపై అయిదు, ఎనిమిది తరగతుల వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేనివారికి రెండు నెలల్లో పరీక్షలు నిర్వహిస్తారు. రెండోసారి కూడా ఫెయిలైతే వారు తిరిగి అవే తరగతులు చదవాలి. వాస్తవానికి ఈ విధానం రద్దు కోసం 2019లోనే విద్యాహక్కు చట్టాన్ని కేంద్రం సవరించింది. విద్య ఉమ్మడి జాబితాలో ఉన్నది కనుక రద్దు నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు వదిలేసింది. అప్పట్లో 16 రాష్ట్రాలూ, 2 కేంద్రపాలిత ప్రాంతాలూ కేంద్ర విధానానికి అంగీకారం తెలిపాయి. కానీ ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ వంటి కొన్ని రాష్ట్రాలు మాత్రం వ్యతిరేకించాయి. నిర్ణయం తీసుకున్న అయిదేళ్ల తర్వాత తాజాగా నోటిఫికేషన్ వెలువడింది. 'నో డిటెన్షన్' విధానంపై అనుకూల వాదనలు ఎన్ని వున్నాయో, ప్రతికూల వాదనలు కూడా అంతకు మించే ఉన్నాయి. అనుకూల వాదనలు తీసిపారేయదగ్గవి కాదు. ఈ విధానంవల్ల డ్రాపౌట్ల శాతం గణనీయంగా తగ్గిందని, ఉత్తీర్ణత సాధించలేమన్న భయాన్ని విడనాడటంవల్ల పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెంపొందుతున్నదని, అందరూ తమను చిన్నచూపు చూస్తారన్న ఆందోళన తగ్గిందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఒక విద్యార్థిని ఫెయిల్ చేసినంత మాత్రాన నైపుణ్యం పెరుగుతుందన్న గ్యారెంటీ ఏమీ లేదని, పైగా తనతో చదివినవారంతా పై తరగతులకు పోవటంవల్ల ఆత్మ న్యూనతకు లోనై, ఒత్తిడి పెరిగి విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉన్నదని కూడా 'నో డిటెన్షన్' సమర్థకులు చెబుతున్నారు. విద్యాహక్కు చట్టం 'నో డిటెన్షన్' విధానం పెట్టి ఊరుకోలేదు. అందులోని 29(2)(హెచ్) నిబంధన విద్యాబోధన తీరుతెన్నులనూ, పిల్లల అధ్యయన నైపుణ్యాలనూ మెరుగుపరిచేందుకు సమగ్ర, నిరంతర మూల్యాంకన(సీసీఈ) విధానం ఉండాలని సూచిస్తోంది. సంప్రదాయ పరీక్ష విధానానికి బదులుగా నిర్దేశించిన ఈ విధానం ఆచరణలో ఎలా అమలవుతున్నదో ఎవరైనా పరిశీలించారా? ఇది సక్రమంగా అమలైతే ఎప్పటికప్పుడు పిల్లల గ్రాహకశక్తిని అంచనా వేసి చదువుల్లో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవటానికి అవకాశం ఉండేది. కానీ ఉపాధ్యాయులకు అప్పజెప్పే ఇతరేతర పనులవల్ల కావొచ్చు... వారిలోని అలసత్వం వల్ల కావొచ్చు-పిల్లలపై శ్రద్ధ తగ్గిందన్నది 'నో డిటెన్షన్' విధానం రద్దు అనుకూలుర మాట. 'ఎలాగైనా' ఉత్తీర్ణులమవుతామన్న ధైర్యంతో పిల్లలు చదవటం లేదని, అలాంటివారి విషయంలో ఉపాధ్యా యులు కూడా నిర్లిప్తంగా ఉండిపోతున్నారని, ఇందువల్ల ఇతర పిల్లలపై కూడా ఆ ప్రభావంపడి మొత్తంగా విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయని వారి వాదన. చాలా రాష్ట్రాల్లో పాలకులు పాఠశాల విద్యపై సమగ్ర దృష్టి సారించటం లేదు. ఈ విషయంలో కేరళ తర్వాత ఢిల్లీ చెప్పుకోదగ్గ ప్రగతి సాధించింది. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో ఆంధ్ర ప్రదేశ్‌లో విద్యారంగ ప్రక్షాళన ఒక యజ్ఞంలాగే నడిచింది. ఒకపక్క సకల సదుపాయాలతో పాఠశాల భవనాలను తీర్చిదిద్దటంతోపాటు పిల్లల చదువులను మెరుగుపరిచేందుకు వీలుగా తరగతి గదుల్లో ఎన్నో బోధనోపకరణాలు ప్రవేశపెట్టారు. విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశారు. విద్యాబోధనపై ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఇప్పించారు. సీబీఎస్‌ఈ, ఐబీ సిలబస్‌ల అమలుకు అంకురార్పణ చేశారు. ఈ తరహా సిలబస్‌లు ప్రవేశపెట్టిన ధీరూభాయ్ అంబానీ ఇంటర్నేషనల్ స్కూల్ వంటివి ట్యూషన్ ఫీజు కింద రూ. 14 లక్షల నుంచి రూ. 20 లక్షల వరకూ వసూలు చేస్తున్నాయని ఈమధ్య మీడియా కథనాలు వెల్లడించాయి. ప్రభుత్వాలు పాఠశాల విద్యను నిరంతరం పర్యవేక్షించి తగినంతమంది టీచర్లను నియమిస్తే, సదుపాయాలు మెరుగుపరిస్తే, ప్రామాణికమైన సిలబస్‌లు ప్రవేశపెడితే పిల్లల నైపుణ్యాలు పెరుగు తాయి. ప్రైవేటు విద్యలో ఎల్‌కేజీ నుంచే పిల్లల్లో పోటీ తత్వాన్ని పెంచే అనారోగ్యకర విధానాలు అమలవుతున్నాయి. కాన్సెప్ట్ స్కూళ్లు ఈ పోటీని మరింత పెంచాయి. 'పిండికొద్దీ రొట్టె' అన్నట్టు డబ్బు పారేస్తే తమ పిల్లలు అమాంతం ఎదుగుతారన్న భ్రమల్లో తల్లిదండ్రులున్నారు. మరి సర్కారీ బడుల్లో పిల్లల్ని చదివిస్తున్న పేద తల్లిదండ్రులు ఏం కావాలి... వారి పిల్లలకు మెరుగైన విద్య ఎలా అందాలి? గోరుచుట్టుపై రోకటి పోటులా ఇప్పుడున్న 'నో డిటెన్షన్' విధానం రద్దయితే పేద పిల్లలు ఎప్పటికి మెరుగుపడాలి? ఏదిగాక ఏం చేయాలి? కేంద్రం ఏ విధానం అమలు చేయదల్చుకున్నా దానికి ముందు బావురుమంటున్న ప్రభుత్వ బడులను ఉద్ధరించాలి. అక్కడి పిల్లలకు కడుపునిండా తిండి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే బోధన ఉంటున్నాయో లేదో గమనించాలి. ఉపాధ్యాయుల నైపుణ్యాలను ఎప్పటికప్పుడు పెంపొందించాలి. వారిని బోధనకే పరిమితం చేయాలి. 'నాణ్యత అనేది యాదృచ్ఛికంగా ఊడిపడదు. అది నిరంతరం కొనసాగే వేనవేల బౌద్ధిక చర్యల సమాహారం' అన్నారు ప్రముఖ శాస్త్రవేత్త ఐన్‌స్టీన్. పాలకులు దాన్ని గుర్తెరగాలి.

# లోక్‌సభ ఎన్నికల్లో.. సత్తా చాటిన బీజేపీ.. పత్తాలేని బీఆర్‌ఎస్




హైదరాబాద్: గ్రేటర్ పరిధిలో లోక్‌సభ ఎన్నికలతో పాటు కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో జాతీయస్థాయిలో హేమాహేమీలైన పలువురు నేతలు ప్రచారంలో పాల్గొన్నారు. బీజేపీ కోసం ప్రధాని మోదీ, కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీలు సైతం గ్రేటర్‌లో ప్రచార షోలు నిర్వహించారు. మహా నగర పరిధిలోని నాలుగింట మూడు స్థానాల్లో గెలిచి బీజేపీ తన హవా చాటుకుంది. హైదరాబాద్ నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీచేసిన మాధవీలత పాతబస్తీలో ప్రచారంతో ఫైర్‌బ్రాండ్‌గా గుర్తింపు పొందారు. ఎప్పటిలాగే హైదరాబాద్ ఎంపీగా ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ (ఐదోసారి) గెలవగా, సికింద్రాబాద్ నుంచి బీజేపీ అభ్యర్థి జి.కిషన్‌రెడ్డి సిట్టింగ్ సీటును నిలుపుకున్నారు. మరోమారు కేంద్రమంత్రి అయ్యారు. దేశంలోనే అత్యధిక ఓట్లున్న మల్కాజిగిరి నుంచి బీజేపీ అభ్యర్థిగా ఈటల రాజేందర్ గెలుపొందారు. చేవెళ్ల నుంచి అభ్యర్థిగా కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపొందారు.

### రిక్త 'హస్తం'

రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టినప్పటికీ కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి సిట్టింగ్ స్థానాన్ని తిరిగి గెలవలేకపోయింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహించిన ఆ నియోజకవర్గంలో తిరిగి కాంగ్రెస్ జెండా ఎగరలేదు. చేవెళ్ల, మల్కాజిగిరి, సికింద్రాబాద్‌ల నుంచి పోటీ చేసిన ఆపార్టీ అభ్యర్థులు గడ్డం రంజిత్‌రెడ్డి, సునీతా మహేందర్‌రెడ్డి, దానం నాగేందర్‌లు సైతం ఓటమి పాలయ్యారు.

### వాడిన గులాబీ..

అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ పరిధిలో అత్యధిక స్థానాలు గెలుచుకున్న బీఆర్‌ఎస్ ఒక్క ఎంపీ సీటును కూడా దక్కించుకోలేకపోయింది. సికింద్రాబాద్ స్థానానికి సీనియర్ ఎమ్మెల్యే పద్మారావును బరిలో దింపినా ఫలితం లేకుండా పోయింది. మల్కాజిగిరి నుంచి పోటీ చేసిన రాగిడి లక్ష్మారెడ్డి, చేవెళ్ల నుంచి కాసాని జ్ఞానేశ్వర్ ఓటమి పాలయ్యారు.

### ఎమ్మెల్యేలుగానే మిగిలారు..

కిషన్‌రెడ్డిని ఎదుర్కొనేందుకు సిట్టింగ్ ఎమ్మెల్యేలను బరిలో దింపినా బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌లు సికింద్రాబాద్‌లో గెలవలేకపోయాయి. పార్టీ మారి బీఆర్‌ఎస్ నుంచి పోటీ చేసిన దానం నాగేందర్, బీఆర్‌ఎస్ నుంచి నిలబడ్డ పద్మారావులు గెలవలేకపోయారు.

### కాంగ్రెస్ ఖాతాలో కంటోన్మెంట్

కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మరణంతో జరిగిన ఉప ఎన్నికలో బీఆర్‌ఎస్ నుంచి ఆమె సోదరి నివేదిత, బీజేపీ నుంచి బరిలో నిలిచిన వంశీ తిలక్ గెలవలేకపోయారు. బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన శ్రీగణేశ్ గెలిచారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com